# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి


ఏలూరు | సంపుటి:01 | సంచిక:13 | బుధవారం | డిసెంబర్ 25, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# ఓ కాకి ...నీవిప్పుడొక
# గాన కోకిలవా ..?!



-అతగాడొక గాన గంధర్వుడు..
-నీవొక గాన కోకిలవు...
-నాడు కాకిలాగా కావ్ కావ్ మన్నావ్
-నేడు కారెక్కి షికార్లు కొడుతున్నావ్ ..
-ఈ షికార్లపై పుకార్లు నిజమేనా...
-నాటి పుకార్లు నిజమని కూసావ్..
-నేడు ఈ షికార్లు కూడా నిజమేనా..
-చెల్లి గా చెలామణి చేసుకుంటూ చెలిగా చెత్త పనులూ..
-ఆ కంఠములు చూసి కనకదుర్గమ్మ కూడాను..
-ఈ నెత్తిమీద చేయి వేయగానే చెడ్డవాడు మంచోడయ్యడా..
-ఇప్పుడు చేతపుడి చేష్టలు చెల్లుబాటు అయినట్లేనా ..
-కాసులు కోసమే కారెక్కా నంటావా ..
-కాసులు అవసరమే కానీ కారుకూతలు అనవసరముగా..
-ఒకడి కాసులకోసం ఇంత కక్కుర్తి పడలా..
-కాసులకోసం ఇంకెన్ని కుటుంబాలు కూల్చుతారు ..
-ఆ కనకము కాసులకు కాలమే సమాధానం చెప్పకపోదా
-ఛీ.. ఛీ... మీవికూడా ఒక బ్రతుకులేనా..
-ఓ కాకుల్లా రా కర్మ ఎవరిని వదలదు



కృష్ణసిందు,ప్రజా భూమి ప్రతినిధి,క్రైం

(కృష్ణసిందు,ప్రజాభూమి ప్రతినిధి,క్రైం) కర్మ ఫలం అంటే ఒక పంట లాంటిది. విత్తనాలు నాటగానే పంట చేతికి రానట్లే. కర్మ ఫలాలు కూడా కాలక్రమంలోనే లభిస్తాయి తప్ప, తక్షణం లభ్యం కావు. దుర్మార్గులు తమ కర్మ ఫలాలను అనుభవించే సంఘటన సమయం ప్రపంచం విస్మయం చెందేలా ఉంటాయి. పుట్టిన ప్రతి మనిషీ ఒక్క క్షణం కూడా ఏదో ఒక కర్మ చేయకుండా ఉండలేడు. అంటే మనిషికి పుట్టుక తోనే కర్మ కూడ వెంట వస్తుందని తాత్పర్యం. మనిషి జీవితంలో ప్రధా నంగా మూడు విధాలైన కర్మల్ని ఎదుర్కొంటూ ఉంటాడు.మనిషి చేసే కర్మలు భూత, భవిష్యత్, వర్తమాన కాలాలకు సంబంధించినవై ఉంటాయి. మనిషి గతంలో చేసిన పుణ్య పాపా లను 'సంచిత కర్మలు'గా పిలవబడతాయి. చేసిన పాపాలుగానీ, పుణ్యాలు గానీ పక్వమై మనిషి అనుభవించడానికి సిద్ధంగా ఉంటే అవి "ప్రారబ్ద కర్మ"లు అంటారు. తెలిసో- తెలియకో ఎవరైనా మం చో- చెడో చేసి వాటికి తనను తాను బాధ్యుడుగా భావించినప్పుడు అది పాప కర్మో, దుష్కర్మో లేక సత్కర్మ గానో పిలవబడు తుంది. కర్మానుసారం అతడు తగిన ఫలితం అనుభవించవలసి వస్తుంది.కర్మ అనంతమైనది. అందుకే తన పరిమిత జీవిత కాలంలో ఎవరూ కర్మని సంపూర్ణంగా అర్థం చేసుకోలేరు. అయితే విషయా న్ని స్థూలంగా అర్థం చేసుకోవడమే సాధ్యం కాదు. అంటే ఆ సూక్ష్మం గా కర్మని అర్థం చేసుకోవడం అన్నది ఒక నిరంతర ప్రక్రియ.ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే దాకా మనం చేసే కర్మలవల్ల అనేక ఒత్తిళ్లకు లోనవుతుంటాం. అవి భావోద్వేగాల ఊయలలో ఊపుతూ ఉంటాయి. వీటివల్ల చాలాసార్లు మానసిక ప్రశాంతత కరువవు తుంది. లక్ష్య సిద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలని, అంతర్మథనం జరుగుతుంది. త ద్వారా మళ్ళీ తక్షణ కర్మల ఒత్తిడికి అధికంగాలోన వుతాం. చిత్తంలో నుంచి కర్మ తత్త్వం పుడుతుంది. కాల్చిన ఇనుప చువ్వలు రెండూ, ఒక దానితో ఒకటి కలుస్తాయి. అలాగే పరిశుద్ధ మైన చిత్తం పరిశుద్ధమైన కర్మ తత్త్వంతో కలుస్తుంది.

మిగతా 2లో



## కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం

-చదువుకున్న మహిళలు గృహిణిలుగా ఇళ్లలో మిగిలి పోకూడదు
-వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు ఉపాధి మార్గాలు
-మహిళలను ఇంటికి పరిమితం చేయడం మారాలి..వారికి అవకాశాలు కల్పించాలి
-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాష్ట్రంలో కో-వర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష చేశారు. కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ విని యోగం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని... అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం అన్నారు. చదువుకున్న మహిళలు గృహిణిలుగా మిగిలిపోకూడదు, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయ పడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కో-వర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయన్నారు. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటు న్నారని... వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబా టులోకి తెస్తే ఆన్లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే... ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కో-వర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 లక్షల సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు.

మిగతా 2లో

## కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదు

-కార్యకర్తల సమావేశంలో వైయస్ జగన్



ప్రజాభూమిప్రతినిధి,వైయస్ఆర్ జిల్లా : కష్టాలు అనేవి శాశ్వతం కావు. కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మనమందరం కలిసికట్టుగా పని చేయాలి. దేశ చరితలో ఏ ఒక్కరూ చేయని మంచి పనులు చేశామన్నారు. ఎన్నికలకు ముందు అలవి గాని హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.

మిగతా 2లో




## కక్ష తీర్చుకోవడంలో కూటమి ప్రభుత్వం కొత్త పద్ధతులు

-మాజీ ఎంపీ పట్ల పోలీసులు, ప్రభుత్వ తీరు దారుణం
-జైల్లో కనీసం నీళ్ల బాటిల్‌కు కూడా అనుమతి లేదా?
-మా ప్రభుత్వంలో ఇలా ఏనాడూ వ్యవహరించలేదు
-గుంటూరు జైల్లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించిన వైయస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల

# ఏస్కో సాంబా..
# ఎన్నంతస్తులైనా...

-గీసుకో సాంబా గోడకు గీతలు..
-కట్టుకో సాంబా ఎన్ని అక్రమ కట్టడాలైన..
-ఎవరాపేది ఎన్ని అంతస్తులు వేసినా...
-అపుతే తోసేయ్ నోట్ల కట్టలు జేబులోకి...
-ఐటమ్స్ రాస్తే అడ్డగించేయ్ అడ్డగోలుగా..
-కాదంటే కాసులిచ్చేయ్ కామ్ గా..
లేకుంటే లేపేయ్ <
త్వరగా అంతస్తులు..





-ఏలూరు మున్సిపల్ కార్యాలయంలో ఎన్నెన్ని అక్రమాలో..
-ఏసీబీ లేదు... ఎవ్వరూ విచారించరూ..
-ఇంకెన్నినాళ్ళు ఈ ఏలుబడి..
-ఎవరూ లేరా ఏలూరు అవినీతిని ఎదురించడానికి...

ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు: సాంబా అంటేనే ఓ సంచలనం. ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన గబ్బర్ సింగ్ సినిమాలో పోలీస్ స్టేషన్లో అల్లరి మూకలను కూర్చోబెట్టి అరేయ్ సాంబా రాస్కో అన్నట్లు ఏలూరు మునిసిపల్ కార్యాలయం పరిధిలో ఏస్కో సాంబా ఎన్నంత స్తులైన గీస్కో సాంబా గోడకు గీతలు ఆపితే కట్టుకో సాంబా ఎన్ని అక్రమ అంతస్తులైన అన్న విదంగా ఆపేదేవరురా మనల్ని అంటూ అక్రమ కట్టడాలకు

మిగతా 2లో

ప్రజాభూమి

## పలాసలో యువతి మిస్సింగ్

ప్రజా భూమి పలాస:
పెళ్లయిన పది రోజులకి యువతీ మిస్సింగ్ పలాసకాశీబుగ్గ మున్సిపాలిటీలో ఓ యువతి రెండు రోజులుగా కనిపించడం లేదు పలాసపట్టణానికి చెందిన నందిని 19స"పర్లాకిమిడి కి చెందిన అశోక్ అని యువకుడితో ఈనెల 14న పెళ్లి చేశారు అల్లుడు కూతురు ఆదివారం పలాస కు వచ్చారు సూది కొండవీటిలోని బంధువులు ఇంటికి వెళ్లి వస్తానని చెప్పిన యువతి బైటికి వెళ్లి తిరిగి



రాలేదు తల్లిదండ్రులు పలాస కాశీబుగ్గ జంట పట్టణాలైనటువంటి వాళ్ల రిలేషన్స్ అయినటువంటి వాళ్ళందర్నీ విచారించారు అయినా లాభం లేకపోవడంతో పలాస కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆశ్రయించారు ఈ వేరకు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి విచారిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి
కర్మ ధ్యాన యోగం చిత్తాన్ని ఏకాగ్రతలో ఉంచడానికి దోహదపడుతుంది. దైవత్వ సాధన ఆత్మశక్తి శోధనకు అది సోపానమవుతుందని కర్మ ధ్యాన యోగం నిర్దేశించింది. మౌనం మానసికమైతే దాన్నుంచి కర్మ ధ్యానం సులభతరమవుతుంది. వేదాలు కర్మలు చేయమంటాయి. దానికి భిన్నంగా కర్మలు త్యజించమని కూడ అంటుంది.బాల్యవస్థలో తల్లిదండ్రులు, గురువులు పెద్దలు మన జీవన శైలికి మెరుగులు పెట్టడానికి అనేక సత్కర్మలు నేర్పుతుంటారు. వాటిని మహా ప్రసాద కర్మలుగా భావించి స్వీకరించిన వారందరూ జీవితంలో ప్రయోజకులైన వారే. కర్మల్ని ఆచరించే ఆలోచనలను మార్చుకుంటూ కొత్తరకం సత్కర్మలు చేస్తూ, మనం సంకల్పించు కున్నది. సాధించుకోవాలి. అది చూసి ముందు తరం ప్రేరణ పొం దాలి. పిన్న వయసులోనే గొప్ప కర్మలు చేయాలనే భావాలు ఎలా కలిగాయా అని వాళ్ళు ఆశ్చర్యపోవాలి.చాలామందికి ఎదుటి మనిషి చేసే సత్కర్మల్లో తప్పులు వెతు కుతూ రంధ్రాన్వేషణ చేసే అలవాటు అధికంగా ఉంటుంది. గురి వింద గింజ తన కింద నలుపు తెలియనట్లు వీరు తమ తప్పును తెలుసుకోరు. ప్రతి ఒక్కరికి అంతరాత్మ అనేది ఉంటుంది. అది ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటుంది. అప్పుడే తప్పు చేసిన వ్యక్తి పశ్చాత్తాప హృదయంతో తన ప్రవర్తన సరిదిద్దుకునే ప్రయ త్నం చేయాలి. మనలోని భగవదున్మత్తత, ప్రేమ, పరితాపం, ఇత్యాది కర్మలు ఏ క్షణంలో ఏ కోణంలో వాటిని మనకు అందిస్తుం దో తెలీదు. భగవంతుని పట్ల భక్తి అధికమయ్యేకొలదీ ఆయన తాలూకు పరిమ ళాన్ని

# ఓ కాకి ...నీవిప్పుడొక గాన కోకిలవా .. ?!

పంచేందుకు కర్మ ల్లో సర్వకాల, సర్వావస్థల్లో అవకాశం ఉం టుంది. చక్కగా కర్మ చేయడం ఒకకళ.ఇతరులను నొప్పించక కర్మ చేయాలి.అయితే ఇంతలా చెప్పడానికి కారణాలు లేకపోలేదు.ఏమిటా కారణాలు అంటే కల అనేది ఎంత పవిత్రమైనదో కొంతమంది ఆ కల అనే ముసుగులో ఎన్ని రకాల కుయుక్తులు కుతంత్రాలు చేస్తూ ఆఖరికి కుటుంబాల సైతం కూల్చి వేసేందుకు కూడా వెనుకాడని విదంగా ఉన్నారని తెలిస్తే కడుపు తరుక్కు పోతుంది.కౌతా వేదిక కల అనే వ్యామోహం లో చిక్కుకున్న ఒక గాయని గతం ఆమె జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంటే ఆ కటుంభం ఎంత తల్లడిల్లి పోతుందో ఆ కలంకితుల కళ్ళకు కనిపించలేదా అని కొన్ని వందల సార్లు కలవరపాటుకు గురిచేస్తుంది.కన్న కూతురితో కూడ అక్రమ సంబంధం అంటగట్టే కుటిలబుద్ధి కలిగిన పనికిమాలిన వారు ఉన్నారని వినాల్సి వస్తే ఏమిటీ పోయే కాలం అని ఆవేదన కలిగిస్తోంది. ఒక గాయని కౌతాలో కల అనే ముసుగులో ఒకడి మాయలో పడి కుటుంబాన్ని కూడా చిన్నా భిన్నం చేసుకునేందుకు కూడా వెనుకాడని పరిస్థితి లో ఆ కనక దుర్గమ్మ కరుణతో వాడి పాపం పండి కనిపించని లోకాలకు వెళ్లిపో యాడు. కాసుల కోసం ఎన్నో కుటుంబాల లో కారుమొబ్బులు నింపిన వాడికి అతి పవిత్ర మైన అన్నా చెల్లెల్ల బందానికి కూడా కళంకితం చేసే విదంగా చెలి ముసుగు వేసుకుని చెల్లిగా చెప్పుకుంటు నాటి నుండి నేటి వరకు తిరుగుతున్న ఓ కుటిల బుద్ధి గల పనికి మాలినది చేస్తున్న చేష్టలు కూస్తున్న కూతలు ఈ కళారంగలో ఇంకెన్ని కుటుంబాలు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది.

ఓదార్పు అనే నయవంచక బుద్ధితో వాడి ఇంటి నుండా కనకము నుండి ఉన్నదని ఒంటినిండా కాసులు తగిలించుకుని కారులో వస్తే కరుణామయుడని అనుకుంటే వాడు కుసే కారుకూతలు వింటుంటే కుక్క కంటే హీనమని తెలిసి ఆ కనక దుర్గమ్మ ఇలాంటి కుక్కలకు తగిన శిక్ష వేయక పోతుందానని కన్నీరు కారుస్తోంది కళారంగం. తానొక అమ్మవారి ఉపాసకుడునని తాను తలుచుకుంటే కుర్రవాళ్ళు సైతం కాటికి పోతారని కళావేదికల సాక్షిగా కారుకూతలు కూస్తుంటే ఆ కుక్క విదిల్చే చిల్లర కోసం ప్రాకులాడుతూ ఉన్న కళా సంస్థల అధినేతలు కూడా కొంచెము ఆలోచన చేస్తే కళామాతల్లి పట్టిన గ్రహణం కొంత మేరైన వీడుతుందని కలభిమానులు కోరుకుంటున్నారు. ఇలా ఒకటి కాదు అనేక కుటుంబాలను బజారుకీడుస్తున్న ఈ కలంకితులు కారులో ఎక్కి తిరుగుతున్న నాటి చెలి నేటి చెల్లిని ఏమని ప్రశ్నించాలి.తనకు ఒక కుటుంబం ఉందని మరిచి తాను కూడా అడదని మరిచి ఇంకొక ఆడదాని జీవితంలో అత్యంత అవమానకరంగా అల్లరి పాలు చేస్తూ పబ్బం గడుపుకుంటుంటే పక్కున నవ్వుతోంది ఈ పాడు లోకం. అయ్యో పురుష్ అంటూ ఆనాటి సూరపనక్క లాగా సంసారాలు తీసి తన సంసారాలు చక్కబెట్టుకోవాలనే కుసంస్కారాలు చూసి కుమిలిపోతుంది ఈ కళారంగలోని కొంతమంది కళాకారులు. ఆనాడు కాటికాపరి అంటూ కారు కూతలు కూసి ఇక ఆ కాటికాపరి కారెక్కే వారు లేక పోకడం తో ఆకారెక్కి షికారు చేస్తూ ఇప్పుడు గాన గంధర్వులమని గావుకేకలు పెడితే కనక దుర్గమ్మ కూడా కొండదిగి పారిపోయేలా ఉంటే అవాక్కయిన ఆలయ సిబ్బంది సౌండ్ బాక్స్ లను ఆపేయడానికి అత్యవసరంగా వచ్చిన తీరు చూసి అచ్చర్యపోయిన అక్కడి భక్తులు అమ్మా ఏమిటమ్మా ఇది అని అమ్మవారిని అనుగ్రహించమని కోరుకున్న తీరు కనిపించలేదా ఈ కుట్రదారులకని ప్రశ్నిస్తున్నారు కలభిమానులు కొందరు. ఇక క్యారెక్టర్.. క్యారెక్టర్ అంటే ఏమిటో తెలియని ఈ కలంకితులు కుసే కూతలు వింటుంటే వీరు మనుషులేనా అన్న అనుమానం కలుగుతోంది. కలిమాయో లేక ఇంకేమిటో కానీ ఏ మాత్రం ఆలోచన చేయక కేవలము కంతాన్ని చూసి ఎంతో ఉన్నతమైన కుటుంబాన్ని కంటికి రెప్పలా చూసుకునే కట్టుకున్న భర్తను కాదని విడాకులు తీసుకుని ప్రేమించిన వాడితో నడవడానికి అడుగులు వేయడానికి వెళ్తుంటే అమ్మవారు అంతుచిక్కని అయోమయానికి అన్ని విధాల సమాధానమిస్తే అది సంతోషించి వాడి సంతోషం కోసం మురుగా అంటూ మొత్తుకుంటూ మామూళ్ల కోసమే మదమెక్కిన మాటలు అంటూ జీడిమెట్ల రోడినంటూ జిత్తులమారి వేషాలు చూస్తుంటే చచ్చి పోయిన వాడు ఎంత చెండాలుడో అందరికి తెలిసిన ఇవన్నీ చూసి చీ అని కాండ్రించి ఉమ్మేస్తున్నారు. ఇక చివరగా ఈ చిల్లర వాళ్ళ కు "యద్భావం తద్భవతి ' అంటే, మనం మనసులో గట్టిగా ఏదైనా చేయాలని అనుకున్నా, ఏదైనా జరగాలని బాగా కోరుకున్నా అది ఖచ్చితంగా జరిగింది తీరుతుంది.మన ఆలోచనలు,చేతలు,ఉద్దేశాలు, అంచనాలు ఎలావుంటే అలాగే మనకు జరుగుతుంది. మనము ఒకరి గురించి ఎప్పుడు అయితే తప్పుగా ఆలోచిస్తామో అప్పటి నుంచి తప్పుగా కనిపిస్తారు. మనం ఒకరి గురించి, వారికీ మంచే జరగాలని కోరుకుంటామో..మనకు మంచే జరుగుతుంది మన కృషి,పట్టుదల,దక్షత లను నిర్ణయించి చేతలు అలా ఉండి అవి మన గతిని నిర్ణయిస్తాయి. 'మతి ఎలా ఉంటే గతి అలా ఉంటుంది.' నువ్వు ఏదైతే ఎదురువారికి ఇద్దామనుకుంటున్నవో అదే తిరిగి నీకు తప్పకుండ వస్తుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కాబట్టి ఆచి తూచి ఆలోచిస్తూ అడుగు వెయ్ నేను చేసేది ఎవరికీ తెలీదనుకోవచ్చు కానీ పైన త్రినేత్రుడు చూస్తూనే వుంటాడు కర్మ నీకు వెనక్కి తిరిగి రాడానికి కొంత సమయం పడుతుంది అంతే.అందుకే ప్రతిక్షణం ప్రతినిత్యం..'సర్వేజనాః సుఖినోభవంతు' సర్వజనులు సుఖశాంతులతో వర్థిల్లాలని మనసులో కోరుకుంటూ..ఉండండి అంతా మంచే జరుగుతుంద"ని చెప్పక తప్పడం లేదు.

## కో-వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్ధ వినియోగం

మొదటిపేజీ తరువాయి
ఒక్కో సీటుకు 50-60 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశించారు.

## కక్ష తీర్చుకోవడంలో కూటమి ప్రభుత్వం కొత్త పద్ధతులు

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు:-
మంచి చేస్తారని చంద్రబాబుకి ప్రజలు అధికారం ఇస్తే, వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై కక్ష తీర్చుకో వడంతోనే ఆయన పని చేస్తున్నారని వైయస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ఆక్షేపించారు. చంద్రబాబు వ్యవహారం చూస్తుంటే ఎలా వేధించాలనేది తమకు నేర్పిస్తున్నట్లుగా ఉందన్న ఆయన, ఇలా అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేయాలని శిక్షణ ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. చంద్రబాబులా తమ పార్టీకి గుంటనక్క తెలివితేటలు లేవని, నేరుగా పులిపంజా దెబ్బ రుచి చూపిస్తామని గుంటూరు జైలు వద్ద మీడియాతో మాట్లాడిన సజ్జల రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. సజ్జల రామకృష్ణారెడ్డి ప్రెస్‌మీట్ పాయింట్స్:మాజీ ఎంపీకి కనీసం వాటర్ బాటిల్‌కి కూడా అనుమతి లేదా?– దళితుడు, మాజీ ఎంపీ నందిగం సురేష్ అక్రమ కేసుల్లో అరెస్ట్ అయి దాదాపు నాలుగు నెలలవుతోంది. మాజీ ఎంపీ అయినా కూడా ఆయన పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు. కనీసం తాగడానికి వాటర్ బాటిల్ తెచ్చుకోవడానికే అనుమతి నిరాకరించారంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థమవుతుంది. దీని గురించి మేం ప్రశ్నిస్తే మరింత రెచ్చిపోతున్నారు. సీఎం కొడుకు, మంత్రి నారా లోకేష్ నేరుగా ఫోన్ చేసి దేశాలిచ్చే పరిస్థితి. ఆయన ఆదేశాలు పాటించక పోతే ఏమవుతుందో అని అధికారులు భయపడుతున్నారు. మూడు నాలుగేళ్ల క్రితం జరిగిన సంఘటనలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకున్నా, అప్పటికప్పుడు కేసులు బనాయిస్తున్నారు. నందిగం సురేష్‌కు బెయిల్ రాకుండా చూస్తున్నారు. అందుకే వాటిని తప్పుడు కేసులు అనాల్సి వస్తుందని అన్నారు.

## వర్సిటీలకు వీసీల నియామకంపై దృష్టి

**-గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారాయంటూ విమర్శలు**
**-కీలక సంస్కరణలకు కృషి**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
గత ప్రభుత్వ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రాలుగా తయారైనట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న యూనివర్సిటీలను సరస్వతీ నిలయాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పలు సందర్భాల్లో చెప్పారు. ఈ మేరకు అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యావంతులను వైస్-చాన్స్ లర్లుగా నియమించేందుకు నోటిఫికేషన్లు ఇచ్చి, సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేశారు. అంతేకాదు, సమర్థ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అన్ని యూనివర్సిటీల్లో అమలు చేసేలా ఆదేశాలిచ్చారు.
రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ మెరుగుదలకు వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్, మెంటర్‌షిప్ కమిటీలు ఏర్పాటుచేశారు. సమగ్ర పరీక్షల నిర్వహణ వ్యవస్థ ద్వారా పరీక్ష ప్రక్రియల ఆటోమేషన్ కోసం దశలవారీ ప్రణాళిక రూపొందించారు. మెరుగైన యూనివర్సిటీ మేనేజ్ మెంట్ సిస్టమ్ అమలుకోసం ఢిల్లీ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతోపాటు ఈ-సమర్థ్ వ్యవస్థ ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పురోగతిలో ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం 22% కళాశాలలు న్యాక్ గుర్తింపు పొందగా, 2028 నాటికి నూరుశాతం NAAC అక్రిడిటేషన్ సాధించేందుకు చురుకైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. మూడు కొత్త కాలేజీలతో సహా 22 ప్రభుత్వ కళాశాలలకు స్వయంప్రతిపత్తి హోదా కల్పించారు.

# ఏస్కో సాంబా... ఎన్నంతస్తులైనా..

మొదటిపేజీ తరువాయి
ఆజ్యం పోస్తుంటే అధికార యంత్రాంగం ఆమ్యామ్య తో సరిపెట్టుకోవడమా లేక అయ్యో మాకెందుకని అటువైపు చూడకుండా ఉండటంతో ఏలూరు మునిసిపల్ కార్యాలయంలో ఎన్నెన్ని అక్రమాలు రాజ్యమే లుతున్నాయో ఎవరికి అర్థం కావడం లేదని చెప్ప వచ్చు.ఇంతకీ ఏమిటా నిర్మాణాలు అనుకుంటున్నారా... అయితే ఇలా చూడండి...ఏలూరు నగరం అడ్డగోలు నిర్మాణాలకి అడ్డాగా మారింది, "అడిగింది ఇచ్చుకో అడ్డగోలుగా కట్టుకో" ముడుపులు చెల్లిస్తే చాలు నిర్మాణాలకు సెట్ బ్యాకులు వదలకున్నా...డ్రైనేజీలు ఆక్రమించినా... అంతస్తులు పెంచేసినా కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో చాలామంది నిర్మాణదారులు ఇష్టారాజ్యాంగ నిర్మాణాలు సాగిస్తున్నారు,బృహత్ ప్రణాళిక ప్రకారం రహదారికి పది మీటర్లు వదిలి నిర్మాణం చేపట్టాల్సి ఉన్న సెట్ బ్యాకుల ఊసే లేదు పార్కింగ్కు స్థలం లేకుండా నిర్మాణాలు సాగిస్తున్నారు ఇదంతా ఎక్కడో రహస్యంగా జరుగుతున్న తంతుకాదు బహిరంగ రహదారి పక్కనే చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం ఇంత జరుగుతున్న పట్టించుకోరు రహదారి పక్కన పూరి గుడిసెలు వేసుకుని జీవనం సాగించే వారిపై విరుచుకుపడే పట్టణ ప్రణాళిక అధికారులు కళ్ళ ముందు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న డ్రైనేజీలు ఆక్రమించేస్తున్న ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు, కళ్ళ ముందే పార్కింగ్,సెట్ బ్యాకులు ఏర్పాటు చేయకుండా నిర్మాణాలు చివరి దశకు వచ్చిన కూడా అధికారులు పట్టించుకోవడం లేదు, కంటి తుడుపు చర్యగా నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి మామ అనిపిస్తున్నారు.ఈ అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయి నిఘా లేకపోవడంతో నగరపాలక సంస్థలకు పన్ను రూపంలో రావలసిన ఆదాయం రావడం లేదు, అక్రమ కట్టడాలను తొలి దశలను నిలువరించాల్సిన అధికారులు నిస్తేజంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి అనే విమర్శలు ఉన్నాయి దస్త్రాలు లేకున్నా సరేనగరంలో ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్న తొలిత www.apdpms.gov.in వెబ్సైట్లో స్థలం వివరాలు, తాజా ఈసీ, స్థలం ఛాయాచిత్రం,పన్ను రసీదు, నిర్మాణ ప్రణాళిక, యాజమాన్యం వాంగ్మూలం, దస్తావేజులు,ఆటో క్యాట్ ద్వారా రూపొందించిన ప్లాన్ పత్రాలను అప్లోడ్ చేయాలి, ఈ ప్రక్రియలో ఒకటి రెండు అంతస్తులకు అనుమతులు పొందిన వారు నిబంధనలు ఉల్లంఘించి జి ప్లస్,త్రీ,ఫోర్, నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు బహుళ అంతస్తుభవనాల్లో 1.25 వెడల్పు తగ్గకుండా మెట్లు, జి ప్లస్,ఫోర్ నిర్మాణాలకు అగ్నిమాపక అనుమతులు ఉండాలి జీవో నెంబర్ 541 ప్రకారం 46 అడుగులు వెడల్పు మించిన వీధుల్లోనే బహుళ అంతస్తులు నిర్మాణం చేయాలి. నేల స్వభావాన్ని బట్టి స్ట్రక్చర్ నమూనా అందించి అనుమతులు పొందాలి. సెల్లార్లలో నిర్మాణం నిషేధం. వాహనాల నిలుపుదలకు స్థలం,భవనం చుట్టూ ఖాళీ స్థలం ఉండాలి. ఇలాంటి నిబంధనలన్నీ అధిక శాతం భవనాల్లో పాటించడం లేదు ఇటువంటి నిర్మాణాలు, అవినీతి అధికారుల పట్ల తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణదారుల ఆటలు కట్టించి, నగరపాలక సంస్థకు రావలసిన ఆదాయాన్ని రాబట్టి,నగర అభివృద్ధికి పాటుపడాలని పలువురు కోరుతున్నారు.

## కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదు

మొదటిపేజీ తరువాయి
పులివెందుల పర్యటనలో భాగంగా.. కడప నేతలు, కార్పొరేటర్లతో తాజా పరిణామాలపై ఆయన చర్చించారు.అబద్ధాలు చెప్పలేకపోవడంతోనే ప్రతిపక్షంలో ఉన్నాం. మోసపూరిత హామీలతో చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. కానీ, మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే సంప్రదాయాన్ని మనం మార్చాం. కోవిడ్ సమయంలో కూడా సంక్షేమాన్ని ఆపలేదు. కార్యకర్తలు కాలర్ ఎగరేసుకునేలా పాలన చేశాం. 2027 చివరిలో జమిలి ఎన్నికలు రావొచ్చు. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే. ప్రతికార్యకర్తకు అండగా ఉంటాం'' అని అన్నారాయన. ఈ కార్యక్రమంలో.. అంజాద్ బాషా, కడప మేయర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. పార్టీ కార్యక్రమాలతో పాటు ఇటీవల కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను కడప నాయకులు వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్పొరేషన్లలో బలం లేకపోయినా టీడీపీ నేతలు పెత్తనం కోసం ఎలా పాకులాడుతున్నారో తమ అధినేతకు వివరించారు. ''మాట మీద నిలబడితే ప్రజలు వాస్తవాలను తెలుసుకుని ఆదరిస్తారు. అధికారంలో ఉన్నా, లేకపో యినా నిత్యం మనం ప్రజల కోసమే పోరాడాలి'' అని నేతలకు వైయస్ జగన్ సూచించారు.

**వైయస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన వైయస్ జగన్**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద ఆయన తనయుడు, వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నివాళులర్పించారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఇవాళ ఉదయం వైయస్ జగన్ పులివెందులకు చేరుకున్న వైయస్ జగన్ ఇడుపులపాయను సందర్శించి తన తండ్రి ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఆయనకు నివాళులర్పించారు. అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్‌లోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో వైయస్ జగన్, కుటుంబ సభ్యులు, ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.





## ఇప్పటికీ నిర్మాణ దశలోనే ఉన్న పలాస కాశీబుగ్గ ఫ్లైఓవర్ బ్రిడ్జి

ప్రజాభూమి పలాస:
పలాస రైల్వే స్టేషన్ ముందున్న కాశీబుగ్గ ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎప్పుడెప్పుడు పూర్తవుతుందా అని సంవత్సరాల తరబడి మనమంతా ఎదురు చూస్తున్నాం.2007 లో మొదలైన ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం ఇన్నేళ్ళయినా పూర్తికాక , ఇప్పటికీ నిర్మాణ దశలోనే ఉన్నది. ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నాం. నిజానికి గత ప్రభుత్వంలో దాదాపు పూర్తి కావచ్చని అనుకున్నాము. కానీ అసంపూర్తిగా మిగిలింది. ఇప్పటి ప్రభుత్వ హయం లోనైనా పూర్తవుతుందని ఆశిస్తున్నాము.గత ప్రభుత్వం లోని ప్రజా ప్రతినిధి గాని, ప్రస్తుత ప్రజా ప్రతినిధి గాని తమ శక్తి మేర కృషి చేశారు, చేస్తున్నారు. వారి ప్రయత్నంలో మాత్రం ఏ లోపం లేదు. తమ హయాంలో ఈ పని పూర్తి కావాలి, తద్వారా తమకు మంచి పేరు రావాలని ఎవరికి మాత్రం ఉండదు చెప్పండి.అయితే ప్రభుత్వ ప్రాధామ్యాలు, ప్రజా ప్రతినిధుల పరిమితులు కూడా మనం అర్థం చేసుకోవాల్సి ఉంది.

అయితే ఈ వంతెన పూర్తి కావడానికిప్రజాప్రతినిధులకు ప్రజల సహకారం, చైతన్యం, తగిన స్పందన కూడ అవసరంపలాస బైపాస్ రోడ్డు మీదుగా కాకుండా వందలాది వ్యక్తిగత, ప్రైవేటు,ప్రజా రవాణా వాహనాలు కాశీబుగ్గ రైల్వే గేట్ మీదుగా నిత్యం ప్రయాణిస్తున్నాయి.దీనివలన నిరంతరం ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడి తీవ్ర ఇబ్బందులు గురిచేస్తూ, ప్రమాదాలకు కూడా కారణమవుతోంది అంతే కాకుండా ప్రభుత్వ రవాణా రంగానికి కూడా కొంత నష్టం జరుగుతోంది ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు కొరత కూడా ఉండవచ్చు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం ఇప్పుడు మొదలు పెడితే పూర్తి కావడానికి మరో 6 నెలల నుండి ఒక సంవత్సర కాలం పట్టొచ్చు.

పెండింగ్ లో వున్న ఫ్లైఓవర్ పనులు బీఓటీ పద్ధతిలో పూర్తి చేసి,తరువాత కొంత కాల పరిమితితో ఒక టోల్ గేట్ పెట్టి నిధులు సమకూర్చుకోవచ్చన్నది ఒక ప్రత్యామ్నాయం ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి అవడానికి పలాస పట్టణం మరియు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు కేటి రోడ్డులో సమావేశమై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది

ప్రజాభూమి



# సంజా ఉత్సవ్ ఎస్ హెచ్ జి మేళా పోస్టర్ విడుదల

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో సంజా ఉత్సవ్ ఎస్ హెచ్ జి మేళ 2024, పోస్టర్ను అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అధికారులతో లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు డిసెంబర్ 26 నుండి 30, 2024 వరకు ఈ మేళా ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళా లో స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు, పటమట లోని మేరీస్ స్టెల్లా కాలేజ్ ఇండోర్ స్టేడియం విజయవాడ నందు ప్రదర్శించటమే కాకుండా అమ్మకానికి కూడా కలవని తెలియజేశారు.

ఈ నెలలో 100కు పైగా చేనేత మరియు స్వదేశీ ఉత్పత్తుల స్టాల్ ఉండబోతున్నాయి అన్నారు. కేవలం ప్రదర్శన మరియు అమ్మకాలు కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, కిడ్స్ ప్లే మరియు ఫుడ్ కోర్ట్ కలవని కమిషనర్ తెలియజేశారు. కావున ప్రజలందరూ ఈ నెలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కమిషనర్ కోరారు.

ఈ కార్యక్రమంలో పిఓయుసిడి వెంకట నారాయణ, టెక్నికల్ ఎక్స్పర్ట్స్ ఫణి కుమార్, సుజాత, రవిశంకర్, సి ఓ శ్రీనివాస్, ఎం ఐ ఎస్ లక్ష్మి నారాయణ, పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఈవీఎంల భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.సాధారణ తనిఖీలలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ టీవీ కెమెరాల వ్యవస్థను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పటిష్ట పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీలో డిఆర్వో ఎం. లక్ష్మి నరసింహం,కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్

## జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక జ్యోతుల నెహ్రూ కాలనీలో గల జీసస్ ప్రేయర్ చర్చ్ లో జగ్గంపేట మండలం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ వెలిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు. అనంతరం మండలంలోని దైవజనులకు, దైవజనురాళ్లకు నూతన వస్త్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని గత ఎన్నికల్లో మాకు మీరు ఇచ్చిన సహకారం మరువలేనిదని



మార్గదర్శకులు దైవజనులని ఆ ప్రభువు ఆశీస్సులతో వీరి వాక్యాన్ని సంఘ సభ్యులు ఆచరిస్తారని అది ఆ ప్రభువు దైవ జనులకు మాత్రమే ప్రసాదించారని అన్నారు. క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ ఏప్రిల్ నెలకు పూర్తి చేస్తామని అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దైవ జనులకు గౌరవ భృతి కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, వేములకొండ జోగారావు, నీలం శ్రీను, బోండా రాజేష్, వెలిశెట్టి బుజ్జి, దైవజనులు మండల పాస్టర్స్ అసోసియేషన్స్ సెక్రెటరీ సాంబేరపు ఎలీషా రాజు, ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ కేఎస్ రాజు, ఐ సుదర్శన్, జాషువా శామ్యూల్, చిత్రపు యోహాన్, ఎస్వీ ప్రసాద్, కే జాన్ డానియల్, కొప్పున జాషువా దైవజనులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్విరామంగా జగ్గంపేట సెంటర్లో నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈరోజు కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ గారు హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది. ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి క్రొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఐదు నెలల నుంచి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆకలి అని అడిగిన వాళ్లకు లేదు అనకుండా డొక్క సీతమ్మ అన్నం పెట్టారు అని, డొక్కా సీతమ్మని మా నాయకులు పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుని ఆకలి అన్నవారికీ అన్నం పెడుతున్నారని, అలాంటి ఆదర్శ నాయకుడిని మేము కూడా ఆదర్శంగా తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మరిసే రామకృష్ణ,రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు,కాకిలేటి బాబ్జి,కాయల మణికంఠ,గంధం శ్రీనివాస్,గుంటముక్కల చిన్న, రేవూరి శ్రీను ఇతర నాయకులు పాల్గొన్నారు.



# పీఎంఈజీపీ.. ఉపాధికి ఊతం, ఉన్నతికి మార్గం- 2025, జనవరిలో కార్యక్రమంపై స్పెషల్ డ్రైవ్

- నియోజకవర్గాల వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు
- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 దిశగా సమష్టిగా అడుగేద్దాం
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

స్వయం ఉపాధితో పాటు మరో పదిమందికి ఉపాధి చూపేందుకు, జీవితంలో ఉన్నతికి ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపీ) ఉపయోగపడుతుందని.. కార్యక్రమంపై రానున్న జనవరిలో నియోజకవర్గాల వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్లో ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. పీఎంఈజీపీపై పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, డీఆర్డీఏ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రా, వికసిత్ ఎన్టీఆర్ జిల్లా కోసం సమష్టిగా అడుగులేద్దామని పేర్కొన్నారు. యువత ఆసక్తికి అనుగుణంగా స్వయం ఉపాధి మార్గాలను చూపడం ద్వారా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ క్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో క్రెడిట్ లింక్డ్ రాయితీ పథకమైన పీఎంఈజీపీపై పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనికత అయిన వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్ప్రెన్యూర్ సాకారం దిశగా వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం జరుగుతుందన్నారు. అన్ని రంగాల్లో ఎన్టీఆర్ జిల్లా ఆదర్శవంతంగా నిలిచేలా కృషిచేస్తున్నట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు.

**చేయిపట్టి నడిపించాలి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

పారిశ్రామికంగా, ఉపాధి కల్పన పరంగా జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వయం ఉపాధి పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపించాలని అధికారులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. జిల్లాలో దాదాపు 40 వేల ఎంఎస్ఎంఈలు ఉన్నాయని.. ఒకవైపు వృద్ధికి చోదక శక్తి అయిన ఎంఎస్ఎంఈల అభివృద్ధిపై దృష్టిసారిస్తూనే మరోవైపు యువతను పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. పీఎంఈజీపీపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించి బిజినెస్ ఆలోచన మొదలు, ప్రాజెక్టు రూపకల్పన, దరఖాస్తు విధానం, రాయితీ, రుణ సదుపాయం, మార్కెటింగ్ అవకాశాలు, యూనిట్ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక.. ఇలా ప్రతి అంశంపైనా అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. పీఎంఈజీపీ ద్వారా దాదాపు 1,056 రకాలకు సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశముందని వివరించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 సాధన దిశగా వివిధ శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేసి జిల్లాను ముందంజలో నిలుపుదామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఎల్డీఎం కె.ప్రియాంక, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న మెగా వికసిత్ భారత్ జాబ్‌మేళా..

- ఎస్ఎస్సీ నుంచి బీటెక్, పీజీ వరకు ఉద్యోగావకాశాలకు వేదిక
- పోస్టర్లను ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఈ నెల 28న నిర్వహించనున్న మెగా వికసిత్ భారత్ జాబ్ మేళాకు సంబంధించిన సమగ్ర సమాచార పోస్టర్లను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులతో కలిసి మంగళవారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు. విజయవాడ, మొగల్రాజపురంలోని వీరమాచనేని పెద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా జరుగుతుందని.. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నట్లు వెల్లడించారు. యువతకు సుస్థిర ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసిన అర్హత ఉన్నవారికి వివిధ కంపెనీలు ఉద్యోగాలు కల్పించనున్నట్లు వివరించారు. 50కి పైగా సంస్థల్లో దాదాపు మూడు వేల ఖాళీలు అందుబాటులో ఉన్నాయని, ఔత్సాహిక అభ్యర్థులు https://vikasajobs. com/jobmela_register.php? idR690 లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు తెలిపారు. పూర్తి వివరాలకు 77993 76111, 93815 30964 నంబర్లకు ఫోన్ చేయొచ్చన్నారు. జాబ్ మేళాను సద్వినియోగం చేసుకునేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. కార్యక్రమంలో వికాస పీడీ కె.లచ్చారావు, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, ఎల్డీఎం కె.ప్రియాంక పాల్గొన్నారు.

# నాగేంద్ర లాంటి యువకుడు జనసేనకు అవసరం! జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్.

**మీ అభిమానానికి కృతజ్ఞుడిని నాగేంద్ర.**
**అట్టహాసంగా జనసేన యువనేత నాగేంద్ర పుట్టినరోజు వేడుకలు.**
**వేడుకల్లో పాల్గొన్న జనసేన ఇంచార్జి చంద్రశేఖర్.**
**పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేసిన నాగేంద్ర.**





ప్రజాభూమి ,రామచంద్రపురం.

సామాజిక సేవా తత్పరుడు, ఆపద వస్తే నేనున్నానంటూ ముందుండే నాగేంద్ర లాంటి యువకుడు జనసేన పార్టీకి అవసరమని ఆయన ఆయన తల్లిదండ్రులు ప్రోత్సాహం మరింత అభినందనీయమని రామచంద్రపురం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు. బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత డాక్టర్ దేగల నాగేంద్ర పుట్టినరోజు వేడుకలు మంగళవారం రాత్రి ఆయన స్వగ్రామం బందనపూడిలో పలువురు జనసేన పార్టీ నేతలు, ఆపార్టీ శ్రేణులు, అభిమానులు మధ్య అంగరంగ వైభవంగా అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమానికి రామచంద్రపురం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లేదుగా పాల్గొని కేక్ కటింగ్ లో పాల్గొని అభిమానులు పార్టీ శ్రేణుల మధ్య సుమారు 70 కేజీల భారీ కేక్ కటింగ్ చేశారు. దీంతో ఒకరికొకరు కేక్ ను తినిపించుకునే తమ అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే కార్యక్రమానికి హాజరైన అభిమానులు పార్టీ శ్రేణులు నాగేంద్రకు గజమాల వేసి సాలువ కప్పి ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ సేవాభావం గల యువనేత నాగేంద్ర రాబోయే రోజుల్లో జనసేన పార్టీ కి అవసరమని అలాంటి వ్యక్తి ద్వారా జనసేన పార్టీ మరింత బలోపేతం కాగలదని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. నాగేంద్ర తన సొంత సొమ్ములతో 500 జనసేన సభ్యత్వా లు చేసి జనసేన పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అలాంటి కార్యదీక్ష గల యువ నాయకుడు తమ పార్టీకి ఎంతైనా అవసరం అని చంద్రశేఖర సందర్భంగా చేరుకున్నారు.ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ తమ తల్లి గ్రామ సర్పంచ్ కాబట్టి గ్రామాభివృద్ధి కోసం వైఎస్ఆర్సిపిపార్టీని ప్రోత్సహించేమే తప్ప ఏనాడు జండా మెడలో వేసుకోలేదని నాగేంద్ర స్పష్టం చేశారు. అలాగే నా జీవితం జనసేన పార్టీకి అంకితమని స్పష్టం చేశారు .జనసేన నాయకులు పార్టీ శ్రేణులు అభిమానులు చూపించిన అభిమానానికి కృతజ్ఞుడునని , మీ అభిమానాన్ని మరువలేనిదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే నిరుపేదలకు ఏ అవసరమైన తన దృష్టికి వస్తే అవసరాన్ని బట్టి తగిన సహాయం అందించగలనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు మానవసేవే మాధవసేవగా గుర్తించిన తాను తనకు తోచిన సహాయం చేయాలన్న సంకల్పంతో ముందుకు వచ్చి గత కొన్ని సంవత్సరాలుగా తన వంతు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.అలాగే చదువుకోలేని స్తోమత లేని నిరుపేదలు మధ్యలో చదువు ఆపేయవద్దని అలాంటి వ్యక్తులు ఎవరైనా ఉంటే తన దృష్టికి వస్తే తానే స్వయంగా చదివించగలనని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. స్థానిక సర్పంచ్ దేగల తిరుమలయని సత్యనారాయణ,మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోండా వెంకన్న, కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివ కృష్ణ,కాజులూరు డిసీ అధ్యక్షులు లకాని కృష్ణ చైతన్య, , జనసేన జిల్లా కార్యదర్శి సంపత్, నియోజకవర్గ టిడిపి యువత అధ్యక్షులు చింతపల్లి అర్జున్, గుబ్బల ఏసురాజు, ఈశ్వర్ రెడ్డి పలువురు కూటమి నేతలు అభిమానులు జనసేన పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# డిసెంబర్ 29న భూపతిపాలెం గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం

## తూర్పుగోదావరి, కాకినాడ జిల్లా కలెక్టర్లు ఎస్పీలకు ఆహ్వానం



ప్రజా భూమి జగ్గంపేట

భూపతిపాలెం పూర్వ విద్యార్థుల ప్రతినిధులు ఈనెల 29న జరిగే భూపతి పాలెం పూర్వ విద్యార్థుల మహాసమ్మేళనంకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆహ్వానించగా ఆయన రెండు జిల్లాల కలెక్టర్లను, ఎస్పీలను ప్రముఖులను ఆహ్వానించాలని ఆదేశించడంతో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రీజినల్ఎడ్యుకేషనల్ ఇనిస్టూట్ సొసైటీ మంగళగిరి వియన్ మస్తానయ్య, తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి కే వాసుదేవరావు, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూర్పుగోదావరి జిల్లా ఎస్ సుభాషిని, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ బేతపూడి రవి తదితరులను మహాసమ్మేళనానికి ఆహ్వానించామని పూర్వ విద్యార్థుల కమిటీ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1983 సంవత్సరంలో భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభమైందని అప్పటినుండి 42 సంవత్సరాలుగా అనేకమంది విద్యార్థులు భూపతి పాలెం స్కూల్లో చదువుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకున్నారని అనేక రంగాల్లో రాణించి దేశంలో అనేక రాష్ట్రాల్లో అనేక సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ ఈనెల 29వ తేదీన 42 సంవత్సరాల పూర్వపు విద్యార్థులు అందరూ మహాసమ్మేళనం పిబి శ్రీనివాస్, వెంకట శ్రీను, పట్టాభి, సునీల్, పరమహంస, ప్రసాద్ బాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో పూర్వ విద్యార్థులందరూ కలిసి భూపతి పాలెం రెసిడెన్షియల్ స్కూల్ మరింత అభివృద్ధికి తోడ్పాటున అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ప్రతినిధులు పాల్గొన్నారు.



## అలివేరు,కోట నాగవరంలలో పొలం పిలుస్తోంది... రైతులకు అవగాహన సదస్సులు.

ప్రజాభూమి బుట్టాయిగూడెం



మండలంలోని అలివేరు,కోట నాగవరంలలో మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయా గ్రామాలలో మంగళవారం నిర్వహించిన ఈ సదస్సులలో వ్యవసాయ అధికారి ముత్యాలరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలు ఆయా రైతు సేవా కేంద్రాల ద్వారా జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి కోతలు తాత్కాలికంగా నిలుపుదల చేయాలని తెలిపారు. రబీ సీజన్ కి సంబంధించి పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని, ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా వారు సాగు చేసిన ప్రతి పంటను కూడా ఈ పంట నందు నమోదు చేయించుకోవాలని తెలిపారు. వరి, మొక్కజొన్న, మినుములు మరియు పెసర వంటి పంటలకు పంటల బీమా చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని తప్పనిసరిగా రైతులు వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు. అనంతరం రైతులతో కలిసి మొక్కజొన్న పంటను పరిశీలించి తగిన సలహాలు సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## గిరిజనులు సాగుచేస్తున్న భూములకు హక్కు పెట్టాలివ్వాలి.

### రెవిన్యూ గ్రామ భూ సదస్సులో గిరిజనులు వినతి..

ప్రజాభూమి, బుట్టాయగూడెం( పోలవరం).



తరతరాలుగా గిరిజనులు సాగుచేస్తున్న ఎల్ టి ఆర్, 1/70చట్ట%శీ% భూములను అడంగల్ లో నమోదు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ డిమాండ్ చేశారు. పోలవరం మండలం, వింజరం గ్రామ సచివాలయం వద్దమంగళవారం నిర్వహించిన రెవిన్యూ గ్రామ భూ సదస్సు కార్యక్రమం లో రెవిన్యూ పరిధిలో సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ వింజరం రెవిన్యూ పరిధిలో వింజరం,బోడిగూడెం,కొమ్ముగూడెం, వెంకటరెడ్డిగూడెం సమీపంలో గత 30 సంవత్సరాలుగా సాగుచేస్తున్నారని తెలిపారు. వింజరం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 182/2,192/2,192/3, 192/4,144,106/2,211/1, 266/1,266/2,266/3,266/4 లలో మొత్తం య 47ఎకరాలలో 100మంది గిరిజన పేదలు వ్యవసాయమే జీవనధారంగా ఉన్నారన్నారు. ఏళ్లుతరబడి గిరిజన పేదలు సాగుచేస్తున్నా అడంగల్లో నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. భూ సమస్యలపై ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో గిరిజనులు సాగులో ఉన్న భూములకు హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎల్ టి ఆర్, 1/70చట్టపరిధిలో ఉన్న భూములను గిరిజనులకు సాగునమోదు, హక్కు పట్టాలు ఇచ్చి ప్రభుత్వ పథకాలు అములు చేయాలన్నారు. వివాదాల భూములలో ఇరుపక్షాల రికార్డులు, టైటిల్ రికార్డులు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బొరగం భూ చంద్రరావు, సముద్రాల సాయి కృష్ణ,గోకూరి పాండవులు,అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## జగజ్జనని ఈశ్వరి మాత ఆరాధన మహోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఈశ్వరిదేవి ఆరాధన మహోత్సవం సందర్భం గా అరవింద ఘోష్ విధి లోని వెలసి వున్న శ్రీమత్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు బ్రహ్మంగారి మనవరాలు జగత్ జనని ఈశ్వరి మత ఆరాధన సందర్బంగా ఈ రోజు అమ్మవారికి జరిగిన పంచామృతాలు అభిషేకాలు శ్రీ చక్ర కుంకుమార్చన మరియు దేవి కథమల పారాయణం లలిత సహస్ర నామాలు స్తోత్రాలు చెప్పిన బృందం మణిద్వీప వర్ణ కమిటీ వారు ఈ కార్యక్రమం లో పలుకొన్నారు ఈ కార్ర్యమంలో పులుగొన్న ఉభయ దాతలు పలువాయి ప్రతాప్ కుమార్ ధర్మపత్ని రజి%బ%త ఆర్గనైజర్ కొసన రత్నాకర్ గౌరవ అధ్యక్షులు వసంత రాయుడు కోశాధికారి పాలంకయ్య అల్లుర్తి పోతులురయ

## క్రీస్తు బోధనలు ఆచరణీయం క్రిస్మస్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన అన్నా



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం క్రీస్తు బోధనలు ఆచరణీయమని, పాపుల రక్షణ కోసం, శాంతి సందేశం కోసం దైవ దూతగా వచ్చి ఏసు మానవాళి కోసంరక్తంచిందించారని మార్కాపురం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అన్న రాంబాబుమార్కాపురం నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్.శుభాకాంక్షలు తెలియజేశారు ఈసందర్భంగా ఆయనమాట్లడుతూ ప్రేమకు, అభిమానానికి, సహనానికి, దయాకరుణకుమూర్తీభవించినటువంటి రూపమే జీసస్ అని అన్నారు. ప్రపంచంలో ఎక్కువ మంది జరుపుకుంటున్న పండుగ క్రిస్మస్ పండుగని వారి ఆశయాలను వ్యాప్తి చేస్తున్న ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు.

## మామిడాడ గ్రామపంచాయతీ నూతన టాక్టర్ ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండలం మామిడాడ గ్రామపంచాయతీకి చెందిన నూతన ట్రాక్టర్ కొబ్బరికాయలు కొట్టు రిపన్ కట్ చేసే ప్రారంభోత్సవం చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పం గ్రామాలు శుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని వారి ఆకాంక్ష అందులో భాగంగా మామిడాడ పంచాయతీ నూతన ట్రాక్టర్ కొనుగోలు చేసి పారిశుధ్య నిర్వహణకు కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్ రావు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, నీలం శ్రీను,సర్పంచ్ కర్రి సూర్యకూమరి శ్రీనివాస్, ఎంపిటిసివేగీ రామకృష్ణ,
పెంటకోంట సత్తిబాబు,దాడి వెంకటేశ్వర్లు,మద్దాల దుర్గబాబు, బోడ్డేటీ సుమన్ మామిడాడ జనసేన పార్టీ అధ్యక్షుడు దెయ్యల భద్రరావు, మిరియాల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పీసా చట్టాలు పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### శాసనసభ్యులు - బాలరాజు

ప్రజాభూమి జీలుగుమిల్లి

పేసా చట్టాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి పీసా చట్టం ప్రకారం గ్రామసభ అధికారాలు, హక్కులు మరియు విధుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూభగవాన్ బిర్సా ముండా గారి 150 వ జయంతి 15 నవంబర్ 2024 న మ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వాయిదా పడిన గిరిజన సమాజానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నేడు జన జాతీయ గౌరవ దివస్ జరుపుకుంటున్నాము. గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు జరుపబడుతాయి, పీసా చట్టం మరియు ఫారెస్ట్ రైట్ యాక్ట్ ( ఎఫ్ ఆర్ ఎ ) ల పై అవగాహన కార్యక్రమం అంతేగాక జి పి డి పి మరియు పిడిఐ ల పై అవగాహన కల్పిస్తామని ఆయన అన్నారు. 1. గ్రామ సభ అనేది గ్రామం యొక్క ప్రాథమిక నిర్ణయాధికార



సంస్థ. 2. పీసా చట్టం ప్రకారం, గ్రామసభ నిర్ణయాలను అమలు చేయడానికి అనుసరించడానికి మరియు పంచాయతీలు చట్టబద్ధంగా కట్టుబడి ఉంటాయి. 3. సంప్రదాయాలు, ఆచారాలు, సాంస్కృతిక గుర్తింపు, సమాజ వనరులు మరియు ప్రజల మధ్య వివాదాలను పరిష్కరించే సంప్రదాయ మార్గాలను రక్షించడం మరియు సంరక్షించడం. 4. గ్రామంలోని భూమి, నీరు మరియు అడవులతో సహా సహజ వనరులను సంప్రదాయాలకు అనుగుణం గారాజ్యాంగంలోని నిబంధనలకు అనుగుణంగా మరియు కాలానుగుణంగా అమలులో ఉన్న ఇతర సంబంధిత చట్టాలకు అనుగుణంగా నిర్వహించడం. 5. ఏదైనా మత్తు పదార్థాల అమ్మకం మరియు వినియోగాన్ని నియంత్రించడం మరియు పరిమితం చేయడం. 6. షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమి ఆక్రమణను నిరోధించడానికి మరియు ్ల షెడ్యూల్డ్ తెగలకు చెందిన అక్రమంగా ఆక్రమించబడిన ఏదైనా భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవడం7. షెడ్యూల్డ్ తెగల వారి విషయంలో మనీ లెండింగ్ను నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవడం. 8. అమలులో ఉన్న ఏదైనా చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇవ్వబడే లేదా కేటాయించబడే... ఇతర అధికారాలు మరియు విధులను అమలు చేయడం మరియు నిర్వర్తించడం. చట్టంలోని ఎనిమిది కార్యక్రమాలు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అమలు చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము మండల తాసిల్దార్ , ఎంపీపీ కొర్సా పోచమ్మ , సర్పంచ్ , సరిపల్లి సత్యనారాయణ రాజు ,బీజేపీ మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, జిల్లా బిజెపి నాయకులు చాత్రాతి ప్రసాద్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం :ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలంలోని కుప్పం బాదూరు గ్రామ పంచాయతీలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగాఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. ముందుగాఎమ్మెల్యే కి కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అధికారులు. ఘన స్వాగతం పలికారు. రెవెన్యూ సదస్సులో ప్రజలను స్వయంగా సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్య ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రం మొత్తం రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఏళ్ల తరబడి పేరుకుపోయిన భూ సమస్యలు తీరుతాయని ప్రతి రెవెన్యూ పంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగాఅభివృద్ధి చేస్తానని అన్నారు,త్వరలోనే రాయల చెరువు ను సీఎం పర్యటన ఉంటుందని తెలిపారు. పర్యాటకుల కోసం ఈ నెల 26,27 తేదీలలో షిప్పింగ్, బోటింగ్ ఇతర క్రీడలు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాయల చెరువులో పిల్లలకు క్రీడలు ఏర్పాటు చేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని రామచంద్రాపురం ప్రజలకు తెలిపారు. లిఅనంతరం గుండోడు కణం రోడ్డును పరిశీలించి త్వరలో 2 కోట్ల 55 లక్షలతో రోడ్డు అభివృద్ధి చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని గ్రామ పంచాయతీ ప్రజలను కోరారు. ఏ సమస్య వచ్చినా స్థానిక నాయకుల ద్వారా నా దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరమ్మ, మండల పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, జనార్దన్ చౌదరి, కేశవ నాయుడు, కొరహరి ప్రసాద్, సురేందర్ నాయుడు, శేఖర్ నాయుడు, సర్వే రమేష్ బాబు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## రాజేశ్వరి సేవలు మరువరానివి - మాజీ ఎంపీ గీతా విశ్వనాథ్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో దివంగత నేత, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దేవరపల్లి రాజేశ్వరి పిఠాపురం పట్టణానికి చేసిన సేవలు మరువరానివని మాజీ ఎంపీ, పిఠాపురం నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వంగా గీత విశ్వనాథ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏపీ సిసి సెక్రెటరీ మేడిది వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దేవరపల్లి రాజేశ్వరి 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక పిఠాపురం ఆర్ఆర్ పార్క్ నందు ఏర్పాటు చేసిన రాజేశ్వరి విగ్రహానికి నాయకులు పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ రాజేశ్వరి పిఠాపురం మున్సిపాలిటీకి ప్రథమ మహిళా చైర్మన్ గా పనిచేసి, పట్టణానికి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆవిడ లేని లోటు మరువరానిదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ పిల్లా శ్రీధర్, చెల్లుబోయిన సతీష్, కాకినాడ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్లిపూడి రాంబాబు, పంతం నెహ్రూ, పిఠాపురం మున్సిపల్ చైర్మన్ గండేపల్లి సూర్యావతి బాబి, మాజీ మున్సిపల్ చైర్మన్, కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత, గుణ్ణం మైథిలి, శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ ఆగంటి ప్రభాకర్, శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానం మాజీ చైర్మన్ రెడ్డెం జనార్ధన్, కౌన్సిలర్ తలిశెట్టి వెంకటేశ్వరరావు, సోము సత్తిబాబు, బొజ్జా దొరబాబు, రామయ్య, కోనేటి రాజు, గ్రంధి గణేష్ తదితర పార్టీల నాయకులు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

## పురాతన దేవాలయాలను సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ముంపునకు గురికానున్న మండలంలోని శ్రీరామగిరి గ్రామం వద్ద శబరి గోదావరి సంఘము తీరాన వెలసియున్న, శ్రీ సుందర సీతారామ చంద్ర స్వామి పురాతన దేవాలయాన్ని, వడ్డీ గూడెం గ్రామంలోని సతి పార్వతి రుద్ర కోటేశ్వర స్వామి శివాలయాన్ని, అలాగే మండలంలోని ఇతర దేవాలయాలను కూడా మంగళవారం దేవదాయ ధర్మదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ మల్టీ జోన్ 1 కె సుబ్బారావు సందర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు నేపథ్యం లో చారిత్రక శ్రీరామగిరి ఆలయాన్ని ఒక ద్వీప (ఐలాండ్) దేవాలయ ముగా అభివృద్ధి చేయడానికి అవసరమైన ఏర్పాట్లు గురించి, అలాగే మిగిలిన దేవాలయాల రికన్స్ట్రక్షన్ కు సంబంధించిన విషయాల పై చర్చించారు. ఆధ్యాత్మిక టెంపుల్ హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి సంబంధించి అన్ని అవకాశాలు పరిశీలించి ఏమేవి నిర్మణాలు చేయాలో నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ తోట సుబ్రహ్మణ్యం, ముమ్మిడి మోహన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జివిలక్ష్మీకుమార్,సిబ్బంది జెసాయిబాబు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజా ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం వైయస్సార్ గార్డెన్స్ భాష్యం స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాష్యం లిటిల్ చాంప్స్ విద్యార్థినీ విద్యార్థులు యెసు ప్రభువు,మేరీమాత, శాంటా క్లాస్లులు,ఏంజెల్స్ దేవకన్యలు మరియు గొర్రెల కాపర్లు వేషధారణలో వచ్చి అందరిని అలరించారు. క్రిస్మస్ పాటలకు చక్కని నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రదర్ సూర్య ప్రకాష్ విచ్చేసి మేజిక్ షో, పుప్పేట్ షో మరియు వాక్యం ద్వారా విద్యార్థులందరు బాధ్యతగా చదువుకుని పెద్దలు,గురువులు,తల్లిదండ్రులకు విధేయులై ఉండాలని తెలియజేసారు. భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ పోలిపర్తి వేణు మాట్లాడుతూ క్రీస్తు యొక్క జన్మదినాన్ని ప్రతి సంవత్సరము భాష్యం స్కూల్లో ఘనంగా నిర్వహిస్తామని శాంతికి త్యాగానికి నిర్వచనమే క్రిస్మస్ అని ఏసుప్రభు త్యాగం, అలాగే ఆయన బోధనలను అను సరించి విద్యార్థులు అందరు జీసస్ మార్గంలో నడచుకోవాల్ని తెలియజేసారు. దేశంలో శాంతి,ప్రేమ, త్యాగం,అందరూ పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రైమరీ హెచ్ఎం. అరుణ మాట్లాడుతూ తమ విద్యార్థిని విద్యార్థులకు క్రీస్తు యొక్క బోధనలు అలాగే క్రీస్తు యొక్క త్యాగం సహనం ప్రేమ తెలపటమే తమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీ విద్యార్థులకు ప్రైజ్ మనీ అందించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేటలో స్థానిక కాపు కళ్యాణ మండపం గ్రౌండ్లో జరిగిన జగ్గంపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 5 ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిధి గా హాజరైనా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.. జగ్గంపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 5 కి విన్నర్ ప్రైజ్ మనీ 10,000 రూపాయలు స్పాన్సర్ చేసిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.ఫైనల్ మ్యాచ్ జేపీటీ సూపర్ జెయింట్స్ %ఎ% ఎస్ ఏలెవెన్ మధ్య జరిగింది.. ఈ మ్యాచ్ లో జేపీటీ సూపర్ జెయింట్స్ విజేత గా నిలిచింది...విజేత జేపీటీ సూపర్ జెయింట్స్ కి తుమ్మలపల్లి రమేష్ గారు 10,000 రూపాయిలు అందించారు. విన్నర్స్ ట్రోఫీ మరియు రన్నర్స్ ట్రోఫీ బెస్ట్ బ్యాట్స్మెన్ బెస్ట్ బౌలర్ మ్యాన్ అఫ్ ది సిరీస్ ట్రోఫీస్ స్పాన్సర్ చేసిన వారు పూర్ణిమ మొబైల్స్ సురేష్ గారు. ఈ సందర్భంగా లీగ్ మ్యాచ్స్ లో మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డులు ప్లేయర్స్ కి తుమ్మలపల్లి రమేష్ గారు అందించారు.

# పంపా ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యం

## ప్రాజెక్టు కమిటీ చైర్మన్ భైరవర్జుల చందు

ప్రజా భూమి తుని



పంపా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన భైరవర్జుల చందు ఆయకట్టు రైతుల సాగునీటి కడగండ్లు తీర్చుతామని భరోసా ఇచ్చారు రైతు పక్షపాతిగా రైతాంగానికి విశేష సేవలందించిన చందు సేవలను మరింతగా రైతాంగాన్నికి చేరువ చేయాని నిర్ణయించిన పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విఫ్ యనమల దివ్య చందు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసారు ప్రాజెక్టు పరిధిలో గల సాగునీటి సంఘాల అధ్యక్షులు పంపా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా భైరవర్జుల చందు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చందు విలేకర్లతో మాట్లాడుతూ గత వైకాపా పాలనలో పూర్తిగా నిరాదరణకు గురైన పంపా ప్రాజెక్టు అభివృద్ధిపై ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ప్రత్యేక దృష్టి పెట్టి ప్రధాన గేట్లు ఆధునీకీకరణకు నిధులు మంజూరు చేసి రైతు బిడ్డ అనిపించుకున్నారని చందు అన్నారు.భవిష్యత్ లో ఆయుకట్టును స్థిరీకరించి శివారు భూములకు సమృద్ధిగా సేద్యపు నీరు అందేలా కృషి చేస్తామన్నారు

# విజయవంతంగా ముగిసిన ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఐలాజ్ జాతీయ మహాసభలు

ప్రజా భూమి, కాకినాడ




ఈనెల 21 - 22 తేదీలలో ఒడిస్సా రాష్ట్రం కటక్ లో జరిగిన ఐలాజ్ జాతీయ మహాసభలు విజయ వంతంగా ముగిశాయి. దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాల్లో నుండి ప్రతినిధులు హాజరై న్యాయవాదుల సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఏ.కే. పట్నాయక్, మద్రాస్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రు హాజరై న్యాయ వ్యవస్థ స్వతంత్రత అనే విషయంపై ప్రసంగించారు. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికలలో జాతీయ అధ్యక్షులుగా కర్ణాటక కు చెందినమైత్రేయి కృష్ణన్, జాతీయ ప్రధాన కార్యదర్శిగా కర్ణాటక కు చెందిన క్లిఫ్టన్ డి . రోజారియో, జాతీయ ఉపాధ్యక్షులుగా బీహార్, తమిళనాడు ల కు చెందిన మంజూశర్మ, రమేష్, జాతీయ సహాయ కార్యదర్శులుగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన బుగత శివ తదితరులు ఎన్నికయ్యారు .అనంతరం న్యాయవాద పరిరక్షణ చట్టం తీసుకురావాలని, రాజ్యాంగాన్ని కాపాడడం కోసం న్యాయవాదులు ముందుండి పోరాడాలని ఈ న్యాయవాదులపై దాడులు అరికట్టాలని, బార్ కౌన్సిల్ ల లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని, జనాభా తగ్గట్టుగా కోర్టులు ఏర్పాటు చేయాలని పలు తీర్మానాలు ఆమోదించారు

# మమతా స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు లో పాల్గొన్న కరస్పాండెంట్ కట్ట నాగేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా వినాయక టెంపుల్ స్టేట్ మమతా స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మమతా స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు యెసు ప్రభువు,మేరీమాత, శాంటా క్లాస్లులు,ఏంజెల్స్ దేవకన్యలు మరియు గొర్రెల కాపర్లు వేషధారణలో వచ్చి అందరిని అలరించారు.క్రిస్మస్ పాటలకు చక్కని నృత్యాన్ని ప్రదర్శించారు. మరియు పుప్పేట్ షో మరియు వాక్యం ద్వారా విద్యార్థులందరు బాధ్యతగా చదువుకుని పెద్దలు,గురువులు,తల్లిదండ్రులకు విధేయులై ఉండాలని తెలియజేసారు. మమతా స్కూల్ కరస్పాండెంట్ కట్ట నాగేశ్వరావు మాట్లాడుతూ క్రీస్తు యొక్క జన్మదినాన్ని ప్రతి సంవత్సరము మమతా స్కూల్లో ఘనంగా నిర్వహిస్తామని శాంతికి త్యాగానికి నిర్వచనమే క్రిస్మస్ అని ఏసుప్రభు త్యాగం, అలాగే ఆయన బోధనలను అనుసరించి విద్యార్థులు అందరు జీసస్ మార్గంలో నడచుకోవాల్ని తెలియజేసారు.దేశంలో శాంతి,ప్రేమ, త్యాగం,అందరూ పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలోతమ విద్యార్థిని విద్యార్థులకు క్రీస్తు యొక్క బోధనలు అలాగే క్రీస్తు యొక్క త్యాగం సహనం ప్రేమ తెలపటమే తమ ముఖ్య ఉద్దేశమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ పాలక మండలి రెండవ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



అతి త్వరలో శ్రీవారి భక్తులకు కేవలం గంటలోగా దర్శన భాగ్యం కల్పించేందుకు టీటీడీ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చైర్మన్, బోర్డు సభ్యులు తెలిపారు.తిరుమలలో మంగళవారం టీటీడీ పాలకమండలి సమావేశాన్ని చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బీఆర్ నాయుడు రెండవ దఫా పాలక మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. మొదటి పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయాలను తీసుకున్న టీటీడీ, రెండవ పాలకమండలి సమావేశంలోనూ భక్తులకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.ప్రధానంగా తిరుమల కు వచ్చే భక్తులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా గంటలోగా దర్శనం కల్పించేందుకు అధ్యయనం చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఇప్పటికే 4 కంపెనీలు డెమో ఇచ్చాయని, ప్రస్తుతం ట్రయల్ రన్ జరుగుతున్నట్లు చైర్మన్ అన్నారు. పాలకమండలి సమావేశం అనంతరం ఈవో శ్యామల రావు మాట్లాడుతూ.. టీటీడీ నిర్వహించే కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు సూచనలు చేసినట్లు, అందుకు తగిన విధంగా టీటీడీ తగిన కార్యాచరణరూపొందిస్తుందన్నారు.స్విమ్స్ కు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. నడక మార్గంలో ఆరోగ్య సమస్యల కారణంగా మరణాలు సంభవించకుండా ప్రత్యేక చర్యలకు ప్రణాళిక రూపొందించామని ఈవో తెలిపారు. భక్తులకు అందించే సేవలపై ఫీడ్ బ్యాక్ సిస్టం ఏర్పాటు చేయనున్నట్లు, అందుకై పాలకమండలిలో కీలక నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈవో అన్నారు. దేశంలోని ప్రతి రాజధానిలో టీటీడీ ఆలయాలను నిర్మించేందుకు పాలకమండలి నిర్ణయించింది.ఈ నేపథ్యంలో ముంబైలో స్వామివారి ఆలయాన్ని 10 ఎకరాలు నిర్మించేందుకు టీటీడీ ముందడుగు వేస్తోంది. క్యూలైన్లో టాయిలెట్స్ కట్టాల్సిన అవసరం ఉందని, రూ. 3 కోట్లతో టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి పాలకమండలి ఆమోదం తెలిపింది. తిరుమలలోని ఓ మఠానికి షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని, ఇంకా ఆ మఠం నుండి తగిన సమాధానం రాలేదన్నారు. మఠం నుంచి బదులు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని శ్యామలరావు తెలిపారు.

# కేంద్ర సహకార సంస్థ తీసుకున్న నిర్ణయాలలో సంఘాలను బలోపేతం చేయాలి.

## కేంద్ర సహకార సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం సహకార సంఘం ఆవరణలో జరిగిన సహకార రంగంలో పనిచేస్తున్న సిబ్బందికి అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఉభయ తెలుగు రాష్ట్రాల సంయుక్త సమన్వయకర్త సమన్వయకర్త డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా రాష్ట్రాల పరిధిలో సహకార సంఘాలు సహకార రంగ విస్తరణలో భాగంగా సంఘములు బలోపేతం కావడానికి వనరుల్లో సమీకరణకు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో తీసుకోవలసిన జాగ్రత్తలను సంఘముల నిర్వాహణలో ఆర్థిక క్రమశిక్షణ కంప్యూట రైజేషన్వంటి ఒక లక్ష మూడువేల నూతన మల్టీపర్పస్ ప్రాథమిక పరపతి సహకార సంఘాలు ఒక లక్ష 6 వేల పాల ఉత్పత్తిదారుల సంఘాలు స్పెషరీస్ 11వేల ఫిషరీస్ సహకార సంఘాలు రానున్న ఐదు సంవత్సరాల కాలంలో నాబార్డు ద్వారా ఏర్పాటు కానున్నవని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. అంతేకాక సహకార సంఘాలపై పలు అంశములను సంఘ సభ్యులకు సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డిసిసిబి మేనేజర్ రవికుమార్ సూపర్వైజర్ నాగేంద్ర ఏలేశ్వరం కో-ఆపరేటివ్ సొసైటీ సీఈవో జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్ సంఘ రైతు సభ్యులు బంటుపల్లి సత్యనారాయణ గుణాపు అప్పలరాజు గంధం కాశి సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు జన్మదినాన్ని ప్రపంచవ్యాప్త పండుగ గా నిర్వహించుకోవడం ఎంతో ఆనందం

## సంతోషం ప్రేమ సకల ఐశ్వర్యాలు సమకూర్చబడతాయి.

## ఏలేశ్వరం పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ పాల్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



యేసుక్రీస్తు జన్మదిన పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా పండుగ వాతావరణం ఏర్పడిందని ఫాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఆనంద్ పాల్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మిరాకిల్ మినిస్ట్రీస్ మందిరంలో ఏలేశ్వరం మండల పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఫౌండర్ ఎస్ ఎలైజా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన డిసెంబర్ మాసంలో ప్రతి క్రీస్తు మందిరాలలో అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటారన్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని జరుపుకోవడం ద్వారా ప్రేమ సంతోషం ఆనందం సకల ఐశ్వర్యాలు కలుగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. దీనిలోని భాగంగానే ఏలేశ్వరం పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల మూడో తారీఖున ఘనంగా నిర్వహించామన్నారు. అలాగే సెమీ క్రిస్మస్ పండుగను ఎస్ ఎలైజా మందిరంలో నిర్వహించడం మంగళవారం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మిరాకిల్ మినిస్ట్రీస్ అధినేత పలివెల ప్రవీణ్ గౌరవ అధ్యక్షులు జాన్ విల్సన్ బాబు ఉపాధ్యక్షులు కుంపట్ల పాల్ ప్రసాద్ కార్యదర్శి సంపత్ ప్రభుదాస్ జాయింట్ సెక్రెటరీ ఏబీవీ ప్రసాద్ ట్రెజరస్ వాస సామ్యూల్ జాయింట్ ట్రెజరర్ వల్లి నెల్సన్ మహిళా మెంబర్ సునీత పాల్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడాడ గ్రామపంచాయతీ నూతన టాక్టర్ ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండలం మామిడాడ గ్రామపంచాయతీకి చెందిన నూతన ట్రాక్టర్ కొబ్బరికాయలు కొట్టు రిపన్ కట్ చేసే ప్రారంభోత్సవం చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పం గ్రామాలు శుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని వారి ఆకాంక్ష అందులో భాగంగా మామిడాడ పంచాయతీ నూతన ట్రాక్టర్ కొనుగోలు చేసి పారిశుద్ధ్య నిర్వహణకు కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్ రావు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, నీలం శ్రీను,సర్పంచ్ కర్రి సూర్యకుమారి శ్రీనివాస్, ఎంపిటిసివేగి రామకృష్ణ, పెంటకోంట సత్తిబాబు,దాడి వెంకటేశ్వర్లు,మద్దాల దూర్గబాబు, బోడ్డేటీ సుమన్ మామిడాద జనసేన పార్టీ అధ్యక్షుడు దెయ్యాల భద్రరావు, మిరియాల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాభూమి, కాకినాడరూరల్



ఈనెల 27నుంచి 29 వరకు విజయవాడలో జరిగే 35వ సౌత్ జోన్ నేషనల్ స్విమ్మింగ్ పోటీలకు కాకినాడ జిల్లా నుంచి స్విమ్మింగ్ క్రీడాకారులు ఎంపికయ్యారు.ఎంపికైన వారిలో ఐ.కే.దర్శిల్,ఎం షణ్ముఖ వీర్,ఏం యశస్విని,డి.మణికంఠ నవీన్ ఉన్నారు.వీరు నలుగురు విజయవాడలో జరిగే పోటీల్లో పాల్గొంటారు.కాకినాడ జిల్లా సిమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి సతీష్, అసోసియేషన్ కార్యదర్శి ఇరుసుమల్ల రాజు, డి ఎస్ డి ఓ శ్రీనివాసు,కోచ్ అప్పలనాయుడు,ముఖ్య సలహాదారుడు మంగా వెంకట శివరామకృష్ణ, క్రీడాకారులను కాకినాడ జిల్లాస్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో అభినందించారు. జిల్లా అధ్యక్షుడు పెద్దిరెడ్డి సతీష్ మాట్లాడుతూ సిమ్మింగ్ లో క్రీడాకారులకు మంచి శిక్షణ ఇవ్వడం జరిగిందని జాతీయ స్థాయిలో జరిగే మీట్ లో విజయం సాధించి కాకినాడ జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రోడ్ల నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలి!

## అధికారులకు మంత్రి సుభాష్ ఆదేశం.

ప్రజాభూమి , రామచంద్రపురం.



రామచంద్రపురం నియోజవర్గంలోని రోడ్ల నిర్మాణాలు వచ్చే సంక్రాంతిలోగా పూర్తి చేయాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అధికారులు ఆదేశించారు. మంగళవారం రామచంద్రపురంలో మంత్రి సుభాష్ పంచాయతీ రాజ్, మరియు ఆర్ అండ్ బి అధికారులతో రోడ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శిథిలావస్థలో ఉన్న రోడ్లతో పాటు, కొత్త రోడ్లు నిర్మాణం వచ్చే సంక్రాంతి నాటికి పూర్తి అయ్యేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే పురోగతిలో ఉన్న రోడ్లు, నూతన ప్రతిపాదనలు వెరసి కోట్లాది రూపాయలు హెచ్చించినట్టు తెలిపారు. ఆర్ అండ్ బి పరిధిలో రూ.7.86 కోట్లతో 87 కిలోమీటర్ల మేర 23 పనులు జరుగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఇవి కాకుండా రూ.3.5 కోట్లతో తిప్పరాజుపాలెం నుంచి కాజులూరు రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. అలాగే కాజులూరు మండలంలో 27 పనులకు సంబంధించి 9 పనులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.30.5 కోట్లతో 35.95 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరయ్యేలా చర్యలు గైకొనాలని మంత్రి సుభాష్ ను కోరారు . అలాగే పల్లె పండుగ కార్యక్రమంలో రూ. 3.34 కోట్లతో 5.92 కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, 0.53 కిలోమీటర్ల మేర డ్రైన్స్ నిర్మాణం కోసం పనులు చేపట్టామని, వీటిలో 9 పనులు పూర్తయినట్లు తెలిపారు. అలాగే రామచంద్రపురం లో రూ.3.9 కోట్లతో 7.6 కిలోమీటర్లు పనులు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. గంగవరం మండలంలో రూ.1.17 కోట్లతో 24 పనులు 2.69 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయని వివరించారు. ఇవి కాకుండా రామచంద్రపురం, గంగవరం మండలంలో రూ. 7.2 కోట్లతో 67 పనులకు ప్రతిపాదనలు పంపా మ న్నారు. త్వరలోనే పనులన్నీ పూర్తవుతాయని మంత్రి సుభాష్ కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఈ ఈ సత్య శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ ASN బాబు, డి ఈ ఈ సూర్యనారాయణ,జెఈ లు భవాని శంకర్, వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి డిఈ కామేశ్వరరావు, జెఈ లు ప్రసన్న, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# మమతా స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు లో పాల్గొన్న కరస్పాండెంట్ కట్ట నాగేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా వినాయక టెంపుల్ స్టేట్ మమతా స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మమతా స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు యెసు ప్రభువు,మేరీమాత, శాంటా క్లాస్లులు,ఏంజెల్స్ దేవకన్యలు మరియు గొర్రెల కాపర్లు వేషధారణలో వచ్చి అందరిని అలరించారు.క్రిస్మస్ పాటలకు చక్కని నృత్యాన్ని ప్రదర్శించారు. మరియు పుప్పేట్ షో మరియు వాక్యం ద్వారా విద్యార్థులందరు బాధ్యతగా చదువుకుని పెద్దలు,గురువులు,తల్లిదండ్రులకు విధేయులై ఉండాలని తెలియజేసారు. మమతా స్కూల్ కరస్పాండెంట్ కట్ట నాగేశ్వరావు మాట్లాడుతూ క్రీస్తు యొక్క జన్మదినాన్ని ప్రతి సంవత్సరము మమతా స్కూల్లో ఘనంగా నిర్వహిస్తామని శాంతికి త్యాగానికి నిర్వచనమే క్రిస్మస్ అని ఏసుప్రభు త్యాగం, అలాగే ఆయన బోధనలను అనుసరించి విద్యార్థులు అందరు జీసస్ మార్గంలో నడచుకోవాల్ని తెలియజేసారు.దేశంలో శాంతి,ప్రేమ, త్యాగం,అందరూ పాటించాలని
వివరించారు. ఈ కార్యక్రమంలో
తమ విద్యార్థిని విద్యార్థులకు క్రీస్తు యొక్క బోధనలు అలాగే క్రీస్తు యొక్క త్యాగం సహనం ప్రేమ తెలపటమే తమ ముఖ్య ఉద్దేశమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట!

**దగ్గుదురు,ఉప్పుమిల్లి, రైతాంగానికి నీటి కొరత లేకుండా చూస్తాం.**

**రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్.**




ప్రజాభూమి,రామచంద్రపురం .

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాజులూరు మండల పరిధిలో గల దుగ్గుదూరు, ఉప్పుమిల్లి టైలాండ్ గ్రామాల రైతులకు సాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మంత్రి సుభాష్ ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులతో కలిసి పలు పంట కాలువలు, డ్రైన్ లను పరిశీలించారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులకు ఎలాంటి నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దుగ్గుదూరు ఛానల్, కుయ్యేరు ఈస్ట్ సైడ్ ఉన్న మూడువేల ఎకరాల్లో సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీటి కొరత వస్తున్న నేపథ్యంలో సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి సుభాష్ సూచించారు. అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. అన్నదాతలను ఆదుకునేందుకు, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగా ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ( ఏపీ ఎస్ ఐ టి సి) అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రబీ సీజన్లో మినహా ఖరీఫ్ సీజన్లో సాగునీటికి ఎలాంటి కొరత లేదని మంత్రి సుభాష్ కు ఇరిగేషన్ అధికారులు వివరించారు. మంత్రి సుభాష్ వెంట ఇరిగేషన్ ఈఈ వి వి రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.రమేష్ బాబు, ఏఈ విన్నకోటి సుజాత, కూటమి నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రామాలయంలో మంత్రి సుభాష్ ప్రత్యేక పూజలు!

**కాజులూరు సప్త సప్తాహ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.**




ప్రజాభూమి, రామచంద్రపురం.

మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో 49 రోజులపాటు నిరాటంకంగా కొనసాగుతున్న సప్త సప్తాహ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మంత్రి సుభాష్ ని ఆలయ పండితులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం స్థానిక కూటమి నేతలు మంత్రి సుభాష్ ని శాలువా కప్పి సత్కరించారు.హిందూ సాంప్రదాయానికి ప్రత్యేకంగా కొనసాగుతున్న ఈ సప్త సప్తాహ కార్యక్రమాలుకాజులూరు గ్రామంలో శ్రీవేణుగోపాల స్వామి, శ్రీజగన్నాధ స్వామి ఆలయ ప్రాంగణంలో వేయించేసి ఉన్న శ్రీభద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నందు గత నెల నవంబర్ 22 నుండి ప్రారంభమై జనవరి 10 వరకు జరగనున్నాయి .సప్త సప్తాహ మహోత్సవములు 49 రోజులు మహాయజ్ఞం కార్యక్రమం జరుగుతోందనీ ఆలయ పండితులు తెలిపారు. కాబట్టి ఈ మహాయజ్ఞ కార్యక్రమంలో గ్రామప్రజలుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమానికి సహాయ సహకారంలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.అదే విధముగా 49 రోజులు పిటల మీద కూర్చున్నే దంపతులు ఎవరైనా ఉంటే ఆలయ కమిటీని సంప్రదించవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి ,మాజీ ఎంపిపి యాళ్ళ కృష్ణారావు, బిజెపి కాజులూరు మండల అధ్యక్షులు సలాది వీరబాబు మాజీ సొసైటీ అధ్యక్షులు యాళ్ళ వెంకటరమణ, కాజులూరు నీటి సంఘం అధ్యక్షులు యాళ్ళ సత్యనారాయణ, యాళ్ళ రవి,చోడిశెట్టి శ్రీనివాస్, పలువురు కోటానికి చెందిన నేతలు కార్యకర్తలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హైందవ శంఖారానికి కాజులూరులో ప్రచారం ముమ్మరం!

**కాజులూరులో పోస్టర్ని ఆవిష్కరించిన మంత్రి సుభాష్.**

**దిశ నిర్దేశం చేసిన కాజులూరు హైంద వ శంఖారావం కన్వీనర్ వీరబాబు .**




ప్రజాభూమి రామచంద్రపురం.

విశ్వహిందూ పరిషత్ కాజులూరు సంఘ మండల పరిధిలో కాజులూరు హైందవ సంఘ కన్వీనర్ సలాది వీరబాబు ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం పలుచోట్ల శంఖారావ ప్రచార పోస్టర్లు బ్యానర్లు కట్టి హిందువులను చైతన్యపరిచి వచ్చే నెల జనవరి 5 విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం సభకు బారీఎత్తున తరలి రావాలని స్వయంగాప్రజలను కలిసి ఆహ్వానించారు ఈసంధర్భంగా వీరబాబు మాట్లాడుతూ కాజులూరం గ్రామంలో సప్త సప్తాహ మహోత్సవాలు జరుగుతున్న శుభ సందర్భంలో శ్రీ భద్రాద్రి, శ్రీరామచంద్రమూర్తి వారి ఆలయం వద్దకు మంగళవారం కార్మిక శాఖ మంత్రి సుభాష్ విచ్చేసి పూజా కార్యక్రమాలునిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా కాజులూరులో మంత్రి సుభాష్ ని కలిసి హైందవశంఖారావ సభ గురించి వివరించామని, దీంతో జనవరిలో జరుగనున్న కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా విడుదల చేయించడం జరిగిందన్నారు, ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్రతి హిందువు మన దేవాలయాల రక్షణకై జనవరి 5 వ తారీఖున తలపెట్టిన సభకు లక్షలాదిగా తరలి హైందవ శంఖారావ సభకు వెళ్లాలని రాష్ట్రమంతటా తరలివచ్చే ఈ కార్యక్రమానికి, మన నియోజకవర్గం నుంచి కూడా అత్యధిక సంఖ్యలో హైందవ సోదరులందరూ కలిసికట్టుగా వెళ్లి శక్తి ప్రదర్శన చేయాలని పిలుపునిచ్చారన్నారు, ఈ సందర్భంగా కాజులూరు మండల హైందవ శంఖారావ కార్యక్రమ ప్రతినిధులకు అందరికీ దిశా నిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో హైందవ సోదరులుబారీగా తరలివచ్చారు.




# కార్మికుల సంక్షేమం ముఖ్యం

**రాజమండ్రీ పేపరు మిల్లు కార్మికుల వేతన సవరణ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది**

**ఉద్దేశ్య పూర్వకంగానే పేపరు మిల్లు యాజమాన్యం తాత్సారం చేస్తోంది**

**పేపరు మిల్లు యాజమాన్యం నగరపాలక సంస్థకు చెల్లించాల్సి ఆస్తి పన్ను బకాయిలు 13 కోట్లు వెంటనే చెల్లించాలి.**

**పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్,ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి**

**శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదిరెడ్డి శ్రీనివాస్బత్తుల బలరామ కృష్ణ....**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం,

రాజమండ్రీ పేపరు మిల్లు కార్మికుల వేతన సవరణ విషయం లో కంపనీ యాజమాన్యం ఉద్దేశ్య పూర్వకంగానే కాలయాపన చేయడం తగదని, ఈ విషయంలో తక్షణ కర్తవ్యం గా ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన ప్రకటన విడుదల చెయ్యాలని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామ కృష్ణ లు స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో కార్మిక శాఖ జాయింట్ లేబర్ కమిషనర్ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పేపరు మిల్లు యాజమాన్యం, కార్మికుల తో 2020, 2023 వేతన సవరణ విషయం పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, నాలుగు నెలలు క్రితం నిర్వహించిన సమావేశంలో ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించే విధంగా వేతన సవరణ చెయడం జరుగుతుందని పేపరు మిల్లు యాజమాన్యం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇరు పక్షాలకు ఆమోద్య మైన పరిష్కారం దిశగా అడుగులు వేయడం ముఖ్యం అన్నారు.

ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ, పేపరు మిల్లు యాజమాన్యం, పేపరు మిల్లు కార్మికుల తో నిర్వహించిన సమావేశం చక్కటి వేతన సవరణ పరిష్కారం లభించక పోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, యాజమాన్యాలు కార్మికుల అసోసియేషన్స్ తో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించడం లేదని, నగరపాలక సంస్థకు బకాయి పడ్డ మొత్తాన్నీ చెల్లింపులు చేయ్యాలన్నారు. వేతన సవరణ విషయం లో మార్గదర్శకాల మేరకు నిర్ణయం తీసుకోవడం జరగాలన్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను బకాయిలు పెద్ద మొత్తంలో ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ప్రతి మూడేళ్లకు ఒకసారి వేతన సవరణ చేయాల్సి ఉన్నా యాజమాన్యం మొండి వైఖరి




కొనసాగించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరీ నీటి వినియోగం పై కూడా ఆడిటింగ్ చేపట్టాలనీ సూచించారు. తదుపరి సమావేశానికి ఇరిగేషన్ అధికారులను కూడా పిలవాలని సూచించారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో పరిశ్రమలకు రెడ్ కార్పెట్ వెయ్యడం జరిగిందన్నారు. పేపరు మిల్లు యాజమాన్యం చేసిన అవినీతి, ఉల్లంఘున లపై విచారణ చేపట్టాలనీ డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ, బ్రిటీష్ కాలం నాటి విభజించు పాలించు అనే పోకడలో పేపర్ మిల్లు యాజమాన్యం వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు మధ్య విభేదాలు లేవనెత్తే పరిస్థితి చూస్తున్నట్లు పేర్కొన్నారు. తామంతా ఒక్కటిగా కలిసి ఉండి కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే పని చెయ్యడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామ కృష్ణ , జాయింట్ కమిషనర్ (లేబర్) ఏ. రాణి, సహాయ కార్మిక అధికారి ఎస్కే జాబీనా, డిఎస్పీ ఏ కే సుబ్బరాజు, పేపర్ మిల్లు అసోసియేట్ డైరెక్టర్ అక్కినేని జయ కృష్ణ, యాజమాన్య ప్రతినిధులు మేనేజర్ బాగ్లే, బిజాయి కుమార్ సంకు, హెచ్ ఆర్ గణేష్, ఫైనాన్స్ హెడ్ రిషికాంత్ గుప్తా, సి ఎస్ ఆర్ మేనేజర్ డీ. తాతరావు, కార్మిక సంఘం ప్రతినిధులు సిఐటియూ ఎస్. వేంకటేశ్వర రావు, అరుణ్, ఎ ఐ టి యు సి ఏ. సత్యనారాయణ, ఐ ఎన్ టీ యూ సి జె వై దాసు స్టాఫ్ వర్కర్ సంఘం కే. రాజేష్, బీ. మురళీ కృష్ణ, రామకృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని ఆశ్రమాన్ని సందర్శించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

సుప్రీంకోర్టు వారి ఆదేశాలు ప్రకారం, హైకోర్టు చీఫ్ జస్టిస్ వారి సూచనల మేరకు శారీరక సామర్థ్యము లోపంతో ఉన్న చెవిటి మూగ, ఇతర అంగ వైకల్యాలతో బాధపడే పిల్లలకి బోధన చేస్తున్న పాఠశాలాలను, సంస్థలను పర్యవేక్షించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రియదర్శిని ఆశ్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సందర్శించి విద్యా ర్థులకు దుప్పట్లు, తల దిండ్లు, చాపలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి గంధం సునీత మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో వారి అవసరాలను తగిన విధంగా మరింత మెరుగ్గా మౌలిక సదుపాయాలు తీర్చాలని లక్ష్యంతో హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆదేశాలు జారీ చేసి ఉన్నారన్నారు. ఇందులో భాగంగానే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉమ్మడి జిల్లాలోని కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ,



తూర్పుగోదావరి, అల్లూరి సీతారామ రాజు జిల్లాల పరిధిలోగల విభిన్న ప్రతిభావంతులు ఉండే పాఠశాల లను, సంస్థలను డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సంబంధిత ఇతర జ్యుడీషియల్ అధికారులతో సందర్శించి వారికి అవసరమయ్యే సర్జరీ పరికరాలు ఇతర ఎక్విప్మెంట్ సంబంధించి నివేదికను హైకోర్టు వారికి అందజేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నేడు దాతలు సహకారంతో ప్రియదర్శిని ఆశ్రమాన్ని సందర్శించి దుప్పట్లు, తల దిండ్లు, చాపలను విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారు అవసరమైన కళ్లద్దాలను అందిస్తామని ముందుకు రావడం జరిగిందన్నారు. సర్జికల్ కు సంబంధించి ఒక కేసును కింగ్ జార్జ్ ఆసుపత్రికి పంపించే ఏర్పాటు చేస్తున్నామని, చిన్న చిన్న ఆపరేషన్లకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేస్తారని తెలిపారు. సామాజిక బాధ్యతతో రోటరీ క్లబ్ విభిన్న ప్రతిభావంతుల గల విద్యార్థులకు వారి అవసరాలు మేరకు బ్లాంకెట్స్, పిల్లోస్, మ్యాట్స్ ను అందజేశారని వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. ఇదే స్ఫూర్తితో జియో స్కూల్స్ లోనీ విద్యార్థులకి అందజేస్తామని రోటరీ క్లబ్ వారు తెలియజేశారన్నారు. సమాజంలో మా వంతు సేవను చేసేందుకు హైకోర్టు వారు ఈ అవకాశాన్ని కల్పించి నం దుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తోట సుబ్బారావు, కరస్పాండెంట్ ప్రియదర్శిని చెవిటి మూగ ఆశ్రమం కె. స్వప్న వర్మ, ప్రిన్సిపల్ ఏ.ఆశాలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంగస్థల కళాకారుల వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నాగిరెడ్డి సత్యనారాయణ ఘనంగా వర్ధంతి వేడుకలు!

ప్రజాభూమి ,రామచంద్రపురం.

ద్రాక్షారామం నాటక కళా పరిషత్, శ్రీ దుర్గా ఆర్ట్స్ అండ్ ఫ్రెండ్స్ అసోసియేషన్, రంగస్థల వృత్తి కళాకాకారుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నాగిరెడ్డి సత్యనారాయణ ఆరవ వర్ధంతి హసన్ బాద గ్రామంలో వారి స్వగ్రహం వద్ద ప్రస్తుత ద్రాక్షారామ నాటక కళా పరిషత్ అధ్యక్షులు, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు చోడిశెట్టి వీరభద్రరావు,నీటి వినియోగదారుల సంఘం సభ్యులు బొల్లం సత్తిరాజు, పలువురు కళాకారులు పాల్గొని తొలుత దివంగత నాగిరెడ్డి సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దివంగత నాగిరెడ్డి సత్యనారాయణ చేసిన అనేక సాంస్కృతిక సామాజిక సేవలను పలువురు



అభినం దించారు. ఈ సంధర్భంగా సన్నాయి కళాకారులు పావులూరి చంటిని సర్పంచ్, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చోడిశెట్టి బాబులు, ఉంగరాల సత్తిబాబు, తిరగటి సత్యనారాయణ, గ్రామస్థులు, కళాకారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రంగస్థల,సినీ నటి,పరిషత్ కార్యదర్శి సరోజ విలేఖర్లతో మాట్లాడుతూ తాను హైదరాబాద్ లో షూటింగ్ లో



ఉండడం వలన ఈ కార్యక్రమానికి రాలేకపోయానని తెలియజేస్తూ తనకు బొట్టుపెట్టి కళాకారిణిగా తీర్చి దిద్దిన దివంగత నాగిరెడ్డి సత్యనారాయణకు నివాళి అర్పించారు.డాక్టర్ స్టాలిన్, బుర్రకథ కళాకారులు రాంబాబు, పరిషత్ ఉపాధ్యక్షులు కొండ, సహాయ కార్యదర్శి అయినవిల్లి సతీష్ బాబు పలువురు కళాకారులు దివంగత నాగిరెడ్డికి నివాళి అర్పించారు.

# రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి: పెనుమళ్ళ రెవిన్యూ సదస్సులో 10 దరఖాస్తులు.

## డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు.



ప్రజాభూమి, రామచంద్రపురం.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహింస్తున్న గ్రామ రెవిన్యూ సదస్సుల్లో మంగళవారం పెనుమల్లలో 10 దరఖాస్తులు వచ్చినట్లు కాజులూరు డిప్యూటీ తాహసిల్దార్ ఎం .శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. చనిపోయిన పట్టాదారులను గుర్తించి మ్యుటేషన్ చేయించడం, భూ ఆక్రమణలు, జాయింట్ ఎల్ పి ఎం సబ్ డివిజన్లో టైటిల్ డీడ్ సమస్యలపై రైతులు నుండి దరఖాస్తులను గ్రామసభల్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. ముందుగా ఆయన రెవెన్యూ సిబ్బంది, కూటమి నేతలతో గ్రామంలో పలుచోట్ల పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఎక్స్టెన్షన్ వేరియేషన్ -5ముటేషన్ ఒకటి, కరెక్షన్స్ కోసం-4మొత్తం -10 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలియజేశారు . ఈరెవెన్యూ సదస్సులో పలువురు డిప్యూటీ ఎండోమెంట్ ఇవో వేణుగోపాల్, మండల్ సర్వేరు, మూర్తి, నీటి సంఘం అధ్యక్షులు పేపకాయల బాబ్జి, మాజీ సర్పంచ్ వసుం వీర బ్రాహ్మం, కూటమి నాయకులు, విఆర్వో బిరదా పట్టాభి, ఉమాదేవి, సర్వేర్లు, రైతులు పాల్గొన్నారు.



ప్రజాభూమి


# పదిమంది లబ్ధిదారులకు ము ఖ్యమంత్రిసహాయనిది చెక్కులు

## పంపిణీ చేసిన కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి

ప్రజాభూమి, కడప సిటీ:



కడప నియోజకవర్గంలో మంగళ వారం నాడు పది మంది లబ్ధిదారు లకు రూ . ఆరు లక్షల అరవై వేల ఐదు వందల పదమూడు రూపా యల విలువైన ముఖ్య మంత్రి సహాయని దిచెక్కులను పంపిణ చేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూకూటమి ప్రభుత్వం ఏ ర్పడ్డాక ప్రజా సమస్యలు త్వర తగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహ కారాలను అందిస్తుంది. గత ప్ర భుత్వం ముఖ్యమంత్రి సహా య నిధిని పక్కనపెట్టి ప్రజల ను ఏ రకంగా పీడించిందో మనందరం చూసాం. కూటమి ప్రభు త్వం అధికారంలోకి రాగానే ప్ర జలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు డబ్బు లను అందజేసి వారికి ఆపద లో అండగా నిలుస్తున్నారు. అ ర్హులైన మధ్యతరగతి పేద కు టుంబాలు ఎల్ ఓ సి కోసం అప్లై చేసుకోగలరని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు తెలియజేశారు.

# కడప జిల్లాలో కేంద్ర మంత్రి పర్యటన వాయిదా

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

ప్రజా భూమి,కడప సిటీ :

కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ శాఖా మంత్రి వర్యులు డా. జితేంద్ర సింగ్ . ఈ నెల 25 బుధవారం నుండి 27 శుక్రవారం వరకు జిల్లాలో జరగవలసిన పర్యటన అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పరిష్కారం మార్గం కోసమే రెవెన్యూ సదస్సులు

## రాజంపేట తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట:




రాజంపేట రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు .మంగళ వారం నాడు రాజంపేట మండ లం పెద్దకారం పల్లె నందు పర్య టిస్తూ రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ఎంతోమంది రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని,అటువంటి వారి సమ స్యలను గ్రామంలోకి వచ్చి ఆ సమస్యకు పరిష్కారం, మార్గం చూపేలా రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్యనాయుడు,పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి, టివిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,మాజీ సర్పంచ్ దొరబాబు,మేడా జానకిరామ్,పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధులు జగదాభి పాండురాజు,పరశురాం నాయుడు,సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,యువ నాయకులు హస్తివారిపల్లె రామ్మోహన్,తేజాల ఆనంద్,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రశాంతత వాతావరణం ఉండాలి

## ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్, బాబు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబును తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు సిద్ధవటం మండలంలోని మాచుపల్లి గ్రామం చెందిన మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మాజీ డైరెక్టర్ బాలిరెడ్డి తన కార్యాలయంలో మంగళవారంశాలవుతో సత్కరించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంతత వాతావరణ ఉండేలా సహకరించాలని,సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు పల్లె ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఉచితంగా గృహ నిర్మాణాలు మాత్రమే రవాణా చేసుకోవాలని ఆయన సూచించారు.

# పురుగులు నివారణకు పసుపుపచ్చ పల్లాలు

ప్రజాభూమి, పులివెందుల




వేరుశనగ పంటలో చీడపీడలు,రసం పీల్చేపురుగు ల నివారణకు పసుపుపచ్చ పల్లాలు ఏర్పాటు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి రైతులకు సూచించారు మంగళవారం ఆమెపులివెందుల మండలంలోని చిన్న రంగాపురం గ్రామంలో ఆహారం,పోషకాల భద్రత,పంట నూనెలు నూనె గింజలు జాతీయ యంత్రం 2024- 25 కార్యక్రమాన్ని సాంబశివారెడ్డి అనే రైతు వేరుశనగ పొలము రెండు ఎకరాల్లో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి పులివెం దుల మండలం జి నాగలక్ష్మి రైతులతో పాటు వేరుశనగ పంట లో చీడపీడలు గమనించడం జరిగిందని, రసం పీల్చే పురుగులు నివారణకు పసుపుపచ్చ పల్లాలు ఎకరానికి 25 చొప్పున పెట్టుకోవాలని,దీనివలన రసం పిలిచే పురుగుల ఉధృతుని తగ్గించుకోవచ్చని రైతులకు తెలియజే శారు. వేరుకుళ్ళు నివారణకు విత్తనం నాటుకుంటు న్నప్పుడే విత్తనశుద్ధి టేబుకొనసాల్ ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి మార్గమే ఏసుక్రీస్తు సందేశం

## - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె




సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ, కరుణ, కలిగి సోదర భావంతో జీవించాలని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ తెలిపారు. అన్ని మతాల సారాంశం ఒక్కటే అని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వం ఉండేది భారత దేశమని చెప్పారు. శాంతి మార్గమే ఏసుక్రీస్తు సందేశమని చెప్పారు. ప్రపంచ మానవాళి క్రీస్తు శాంతి మార్గాన్ని అనుసరించాలని హితవు పలికారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు దాసరి రవి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరు నెలల్లోనే చంద్రబాదుడు: ప్రజలపై ఏకంగా రూ.15,485 కోట్ల వడ్డింపు

## వైసీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు నెలల్లోనే కరెంట్ చార్జీల రూపంలో ఏకంగా రూ. 15,485 కోట్ల భారాన్ని మోపారని వైసీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తెలిపారు. చంద్రబాబు పాలన చంద్రబాదుడుగా మారిందని అన్నారు. మంగళవారం పోరుమామిళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 'కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్ఆర్సీపీ పోరుబాట' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను విస్మరిస్తు న్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. కరెంట్ చార్జీలు కూడా పెంచారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ. 15,485 కోట్ల భారాన్ని ప్రజలపై మోపింది. వైసీపీ పాలనలో కరెంట్ చార్జీలు పెంచారు.. మేం వస్తే పెంచము.. తగ్గిస్తాం అని ఎన్నికల సమయంలో చంద్రబాబు





పదేపదే ప్రచారం చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక నవంబర్‌లో రూ. 6072 కోట్ల భారం వేశారు.. జనవరి నుంచి రూ. 9412 కోట్లు భారం వేశారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో సామాన్య ప్రజలే కాకుండా కుటీర, మధ్య తరహా పరిశ్రమలు నష్టపోయే అవకాశం ఉంది. ఈనెల 27వ తేదీన బద్వేలు నియోజకవర్గ కేంద్రాల్లో కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్ఆర్సీపీ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజలను భాగస్వామ్యం చేసుకుని పార్టీ శ్రేణులు ముందుకు కదలాలి. నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తాం. ప్రజల తరఫున వైఎస్ఆర్సీపీ పోరాటం చేస్తుంది. ప్రభుత్వం తక్షణం కరెంట్ చార్జీల పెంపును ఉపసంహరించు కోవాలి" అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట తప్పి ప్రజలపై భారం వేస్తున్నారని మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజలపై పన్నుల మీద పన్నులు వేయడం దుర్మార్గమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే రూ. 85 వేల కోట్ల అప్పు తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, వైస్ ఎంపీపీ సి భాష,రాజశేఖర్, రంగసంద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, ఎంపీటీసీ ఇషాక్, ఉప సర్పంచ్ రవి చంద్రారెడ్డి, నారాయణ రెడ్డి, గంగయ్య, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి ఏసుప్రభు జన్మించారు

## ప్రభుత్వ విప్ ,శాసన సభ్యురాలు మాధవి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ:

మంగళ వారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ హాల్లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘ నంగా నిర్వహిం చారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా కడప ప్రభుత్వ విప్ మరియు శాసన సభ్యురాలు మాధవి రెడ్డి,టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షు లు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ధవరెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి,దయాగుణం కలిగి సమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి ఏసుప్రభు జన్మి ంచారని ఆమె అన్నారు. ఆయ న మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నా యుడు ప్రభుత్వంలో సెమీ క్రి స్మస్ వేడుకలను ప్రభుత్వపరం గా నిర్వహించడం ఎంతో సం తోషించదగ్గవిషయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం జరుగు తుందని, సమాజానికి



తోడుగా అండగా ప్రజా సేవ చేసే విధంగా, నమ్మకాలకి, విశ్వాసా లకు అనుగుణంగాఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వం లో ఎక్కడ కూడా ఎప్పుడు కూడా ప్రభుత్వపరంగా పండుగలు చేయలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో సంస్కృత, సంప్ర దాయాలను గౌరవిస్తూ పండగ లను జరపడం జరుగుతుంద న్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గా ల వారికి భద్రత్వం కల్పించడం అవుతుందని చెప్పారు. రాష్ట్ర ంలో ఉన్న ఆర్థిక లోటును అధి కమించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి విశ్వే శ్వర నాయుడు మాట్లాడుతూ ప్రజల్లో శాంతి,ప్రేమ దయాగు ణం నింపడానికే ఏసుప్రభు జ న్మించారని అన్నారు. ఆయన సన్మార్గంలోనే ప్రతి ఒక్కరు న డవాలని అన్నారు. ప్రతి ఒక్క రూజిల్లా,రాష్ట్రం,దేశంఅభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. టిడిపి పోలీట్ బ్యూరో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దయామయుడు ఏసుక్రీస్తు వారి సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు ప్రభుత్వంలో ప్రతి వర్గానికి, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చేస్తా మని అన్నారు. తొలుత క్రిస్మస్ ట్రీ కి లైట్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో క్రిస్మస్ ప్రార్థన గీతాలను ఆలపించారు. ముందస్తు క్రిస్మస్ సంద ర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్, క్రైస్తవ మత పెద్దలు శామ్యూ ల్,విజయ భాస్కర్, ప్రభుదాస్, జాన్,మహేష్, టిడిపి ఎస్టి సెల్ నాయకులు రమేష్ రెడ్డి, అధి కారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాశీరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు కాశీరావు ఈ నెల 12 న అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబసభ్యులు కుమారులైన సోమశేఖర రావు ప్రియా ఐస్ క్రీమ్ పార్లర్ ప్రసాద్ రావు లను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ ,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లై మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అంబకపల్లె నారాయణ స్వామి, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ లు మంగళవారం జండామాను వీధి సమీపంలో ఉన్న వారి నివాసానికి వెళ్లి కాశీ రావు చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు .అలాగే



సినిమా థియేటర్లో ఆపరేటర్ గా పని చేస్తున్న మూర్తిరావు మంగళవారం అనారో గ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకు న్న ఎంపీ అవినాష్ రెడ్డి, నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిఆయన భౌతిక కాయం వద్ద నివాళు లర్పించారు.

# వరి పంట లో కోత ప్రయోగాల పరిశీలన

ప్రజా భూమిముద్దనూరు

మండల పరిధిలోనిలోని కె తిమ్మాపురం రైతు సేవా కేంద్రం అనుసంధానంగా కోసినేపల్లె గ్రామంలో ఖరీఫ్ లో సాగు చేసిన వరి పంట లో పంట కోత ప్రయోగాలను పరిశీలన చేసి దిగుబడులను పర్యవేక్షించినమండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్టారెడ్డి. ఈ సందర్భంగా పర్యవేక్షణాధికారి వెంకట క్రిష్టారెడ్డి మాట్లాడుతూ గ్రామం లో రైతు తాటి గంగా ప్రసాద్ అనే రైతు 316 సర్వే నెంబరు ప్రయోగం 1 లో 1.37 ఎకరాల విస్తీర్ణంలో అందులో 5ఐ5 మీటర్ల విస్తీర్ణంలో ప్రయోగాత్మకంగా వరి పంటను సాగు చేయగా అందులో 1.780 కిలోలు దిగుబడి వచ్చిందని అన్నారు. అలాగే సర్వే నెంబరు 317 ,0.64 సెంట్ల విస్తీర్ణంలో 5ఐ5 మీటర్ల దూరం లో ప్రయోగం 2 నిర్వహించగా 3.495 కిలోలు దిగుబడి వచ్చింది అని తెలిపారు. రైతు సరైన యాజమాన్య పద్ధతులు సకాలంలో పాటించక పోవడం వలన దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. ఈ పంట కోత



ప్రయోగాలు చేయడం వలన దిగుబడులను అంచనా వేసి,తదుపరి ధాన్యం ఎగుమతి చేసుకోవాలా,లేదా దిగుమతి చేసుకోవాల అలాగే దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయా,లేదా తగ్గాయ అనే విషయాలను తెలుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి రైతు పంట కోత ప్రయోగాల నిర్వహణ సమయంలో పాల్గొని దిగుబడులను అంచనా వేసే విధానము ను తెలుసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక కార్యకర్త యమ్.జ్యోతి, ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ ఇండియా కంపెనీ లిమిటెడ్ అధికారి యస్. సుధాకర్ మరియు రైతు తాటి గంగా ప్రసాద్ మరియు గ్రామ నౌకర్ సి.చంద్ర శేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## - టిడిపి మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేంపల్లి టిడిపి మండల పరిశీలకులు రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ సర్వమత సారం మానవత్వమేనని తెలియజేశారు. అహింస, సత్యం, ధర్మం బోధించిన క్రీస్తు అడుగుజాడల్లో నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి, సీనియర్ నాయకులు షబ్బీర్, జగన్నాథ్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, తెలంగాణ వలి,



నామ వేమకుమార్, సింగారెడ్డి రజనీకాంత్ రెడ్డి (సూరి), సింగారెడ్డి శివకృష్ణ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, గండి దేవస్థాన మాజీ చైర్మన్ వెంకటస్వామి, షేక్ మహమ్మద్, దక్కా రమేష్, మదక శ్రీనివాసులు, టిడిపి మండల బీసీ అధ్యక్షుడు గోగుల మల్లికార్జున్, ఎద్దుల శేషారెడ్డి, అబ్దుల్, కంతూరి వెంకటేష్, రెడ్డి కిషోర్, మేస్త్రీ రమణ, గణేష్ నాయక్, యుగంధర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

## - తహశీల్దార్ హరినాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లి పట్టణంలోని చింతలమడుగుపల్లె గ్రామంలో రెవెన్యూ అధికారులు 8 వ సచివాలయంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజలు తమ సమస్యలను తహశీల్దార్ హరినాథ్ రెడ్డి కి విన్నవించారు. ఈ సదస్సులో వ్యవసాయ, భూ సంబంధిత, పట్టాల రిజిస్ట్రేషన్, పన్నులు, స్థలాల నిర్వహణ వంటి పలు సమస్యలను ప్రజలు, రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయ రామిరెడ్డి పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అధికారుల



దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను అతి తొందరలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హరినాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సింగారెడ్డి జయచంద్రారెడ్డి, గిరిధర్ రెడ్డి, చావలి శేఖర్, చిన్న ఓబుళరెడ్డి, ఎద్దుల శేషారెడ్డి, రామాంజనేయులు, గణేష్, దాసిరెడ్డి, పీవి రమణ, నాగేష్ , నాగముని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లోకేష్, సర్వేయర్లు సి. గంగయ్య, శంకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ కొండయ్య, మల్లేష్ నాయక్, కిరణ్ కుమార్, మాధవిలత, పార్వతి, బేబి, వీఆర్వోలు రవీంద్రనాథ్ రెడ్డి, బషీర్ బాబా, ఓబయ్య, రామాంజనేయ రెడ్డి, సుబ్బరాయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న అటవీ సంపద..!!!-అక్రమార్జనే ధ్యేయం-వాల్టాకు తూట్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

నన్ను కొడుతున్నారని చెట్టు చెప్పలేదు.. బహిరంగంగానే రవాణా అవుతున్నా అధికారులు పట్టించుకోరు.. వెరసి కలప అక్రమ రవాణా మూడు పూలు ఆరు కాయలు అన్న చందంగా యథేచ్ఛగా సాగుతోంది. జిల్లాలో కొంతమంది కలప వ్యాపారులు ధనార్జన కోసం నిబంధనలు మీరుతున్నారు. వాల్టా చట్టంపై గొడ్డలి వేటు వేస్తూ రోడ్ల వెంట ఉన్న చెట్లను రోడ్డు అభివృద్ధి పేరుతో విద్యుత్ తీగలకు అడ్డం ఉన్నాయన్న సాకుతో చెట్లను నరికిస్తున్నారు. వాటిని ఇటుక బట్టీలకు, హెరీటల్లు, టింబర్ డిపోలకు తరలిస్తున్నారు. రోడ్ల వెంట ఉండే పొలాల్లోని తమ పైరుపై చెట్టు నీడ పడుతోందని, పంట సరిగా పండడం లేదని రైతులు ఫిర్యాదు చేస్తే కేవలం కొమ్మల వరకు తొలగించుకోవాలని అధికారులు అనుమతిస్తారు. అంతేగాని ఏకంగా చెట్లనే కొట్టేయడానికి వీల్లేదు. అలాంటిది వేప, నల్లతుమ్మ సహా అనేక రకాల భారీ చెట్లను ఆక్రమార్కులు కొట్టేయిస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా చెట్లు పెంచేవారు లేకున్నా ఇంత పెద్ద మొత్తంలో కలప ఎలా రవాణా అవుతుందనే అంశంలో అధికారుల ఉదాశీనతే అక్రమార్కులకు ఆదాయ వనరులుగా ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ కలప రవాణాను అడ్డుకుని వృక్ష సంపదను కాపాడాల్సిన అటవీశాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునుగుతున్నారు. కలప వ్యాపారుల నుంచి అటవీ శాఖ అధికారులు ఆక్రమ వసూళ్లకు పాల్పడటంతో విలువైన కలపను కొల్లగొడుతున్నారు. ఎటువంటి అనుమతులూ తీసుకోకుండా చెట్లు కొట్టి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. టేకు, వేప, పాచి, ఇరిడి వంటి విలువైన కలప ఇతర రాష్ట్రాలు, జిల్లాలకు అక్రమ మార్గంలో తరలించుకు పోతున్నారు. ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా చెట్లు కొట్టి, పచ్చదనాన్ని, పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఏపుగా పెరిగిన చెట్లతో పాటు రైతులు పెంచుకున్న చెట్లను సైతం అక్రమార్కులు నరికి సొమ్ము చేసుకుంటున్నారు. చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, అటవీ అధికారులు పట్టించుకోకపోవడం లేదు. వృక్ష సంపద రోజురోజుకు తరిగిపోతుంది. వన సంరక్షణ ధ్యేయం, నర్సరీలలో మొక్కలు పెంచేందుకు ఉపయోగించే ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నాయి. ప్రభుత్వ, అటవీ బీడు భూముల్లో మొక్కలు నాటినా, ఇందుకోసం ప్రభుత్వ ధనం కోట్ల రూపాయలు ఏటా వెచ్చించినప్పటికీ ప్రయోజనం శూన్యమే అవుతోంది. ప్రకృతిని, వృక్ష సంపదను కాపాడటానికి ప్రభుత్వం తీసుకొచ్చిన వాల్టా చట్టం



అటవీ, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల హిందూపురం నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉల్టా అవుతోంది. ఆక్రమంగా కలపను రవాణా చేయడాన్ని అదుపు చేయాలని ప్రభుత్వం చెబుతుంటే అటవీశాఖ అధికారులు మాత్రం స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. వారి విధి నిర్వహణ, ప్రభుత్వం చెట్లను యథేచ్ఛగా నరికి రవాణా చేయడాన్ని కట్టడి చేయడానికి చెక్ పోస్టులను ఏర్పాటు చేసింది. అయితే ప్రభుత్వం ఉద్దేశ్యం నీరుగారి పోతోంది. చెక్ పోస్టుల దాటి ఆక్రమంగా కలప రవాణా జరుగుతూనే ఉంది. అయినా పట్టించుకునే నాథుడే లేదని అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడలతో పాటు లేపాక్షిలో ఉన్న పరిశ్రమల నిర్వాహకులు యథేచ్ఛగా పరిశ్రమల్లో ఉన్న బయిలర్లకు కలపను ఉపయోగిస్తున్నారు. ఈ విషయం తెలిసినప్పటికి వారి నుంచి అటవీ శాఖ అధికారులు మామూళ్లు తీసుకుని చేతులు దులుపుకుం టున్నారే తప్ప వారిపై కనీస చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినపిస్తున్నాయి. అన్ని ఆధారాలతో అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికి చర్యలు తీసుకోవడం పక్కన పెడితే, ఏ ఒక్కరికి కనీసం నోటీసులు సైతం ఇవ్వడం లేదు. మరి కొంత మంది అటవీ శాఖ అధికారులు ప్రభుత్వ భూముల్లో ఉన్న ప్రకృతి సంపదను అడ్డంగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో నరికిన చెట్లను ఇక్కడి నుంచి పావగడకు





ఎగుమతి చేసుకుని అక్కడి నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్నారు. దీనికి సంబంధించి అన్ని ఆధారాలతో సహా పర్యావరణ వేత్తలు ఫిర్యాదు చేసినప్పటికి ఒక్క ట్రాక్టరు పట్టుకోలేదు. ఒక్క కేసు నమోదు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చెట్లను సంరక్షించాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

### చెట్లకు రక్షణ ఏదీ..?

భారీగా చెట్లను నరికి వేయడం వలన చెట్ల పరిరక్షణ కరువైంది. దీని వలన పచ్చదనం, ప్రాణవాయువు తగ్గిపోతుంది. కాలుష్యం పెరిగి వాతావరణం సమతుల్యం దెబ్బతింటోంది. లేపాక్షి, చిలమత్తూరు, మడకశిరా, సోమందేపల్లి తదితర ప్రాంతాలలో పలమనేరు పరిసరాల్లో అటవీ ప్రాంతం ఎక్కువ విస్తీర్ణం కలిగి ఉంది. చెట్లను విపరీతంగా నరికి తరలించడం వలన అడవుల విస్తీర్ణం తగ్గిపోతుంది. ఇక్కడ ఉంటున్న అడవి జంతువులు ఇంకా ఎక్కు వగా పల్లెలు, పట్టణాల్లోకి వచ్చే ప్రమాదం లేకపోలేదు. ప్రస్తుత కాలంలోనే అడవి జంతువులు ప్రధాన రహదారులు, గ్రామాలు, పట్టణాల్లోకి వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కాస్తోకూస్తో అడవి విస్తీర్ణం ఉండగానే జంతువుల ఇలా వస్తుంటే ఇక అడవులను పూర్తిగా నిర్వీర్యం అయితే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో మరి.

### అటవీ శాఖలో అక్రమాలు

చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుని అటవీశాఖ అధికారులు కొంత మంది అక్రమార్కులకు అండగా నిలుస్తూ జేబులు నింపుకునే పనిలో పడ్డారనే విమర్శలున్నాయి. అక్రమ కలప రవాణాను అదాయ వనరుగా మల్చుకుని దొరికినంత దోచుకుంటున్నారు. ఇక చెక్ పోస్ట్ లు ఉన్నా నామమాత్రంగానేనని అటవీ శాఖాధికారులను ప్రజలు తప్పుపడుతున్నారు. ప్రధానంగా చింత, వేప కానుక, మద్ది, వివిధ రకాల నీడనిచ్చే భారీ చెట్లను, ఫలా లు అందించే చింత, కానుగ, వేప చెట్లను తెగనరికి తరలించేస్తున్నారు. కాలుష్యాన్ని తగ్గించే చెట్లను నరికించి ఆక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్న వారికి మొక్కుబడిగానే జరిమానాల పేరుతో అటవీ అధికారులు ప్రోత్స హిస్తున్నారని ఆరోపణలున్నాయి.

# కన్నుల పండువ గా సీతారాముల బ్రహ్మారథోత్సవం.

ప్రజా భూమి, లేపాక్షి



:మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో సీతారాముల బ్రహ్మారథోత్సవం భక్తజన సందోహం మధ్యన కన్నుల పండువ గా జరిగింది. శ్రీ గోందావళి బ్రహ్మ చైతన్య స్వామి 111వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సీతారాముల బ్రహ్మారథోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆగమీకులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మ చైతన్య స్వామి, సీతారాముల విగ్రహాలకు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తజన సందోహం మధ్యన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షతో సీతారాములు, ఆంజనేయస్వామి విగ్రహాలను రథం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం విగ్రహాలను రథంపై కూర్చుండబెట్టి, విశేష పూజల అనంతరం రథం ప్రధాన రహదారి వరకు ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగరాజు, చంద్రశేఖర్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి, నాగలింగారెడ్డి, సర్పంచ్ గంగ లక్ష్మమ్మ, ఎంపీటీసీ ఆదినారాయణ, మైదు గోళం సర్పంచ్ రామచంద్రారెడ్డి, సిరివరం కిష్టప్ప, గంగాధరప్ప, అశోక్ రెడ్డి లతోపాటు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లేపాక్షి గురుకుల విద్యార్థికి అరుదైన అవకాశం.

## రిపబ్లిక్ పెరేడ్ లో నృత్యం, యోగ కు ఎంపిక.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రానికి సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయలో పదో తరగతి చదువుతున్న జోగి మహేంద్ర అనే విద్యార్థికి జాతీయస్థాయిలో అరుదైన అవకాశం లభించినట్లు ప్రధానాచార్యులు సుందర రాజు తెలిపారు. జనవరి 26న రిపబ్లిక్ డే పెరేడ్లో నిర్వహించే కార్యక్రమాలకు విద్యార్థి జోగి మహేంద్ర ఎంపికైనట్లు ఆయన తెలిపారు. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించు కార్యక్రమాల్లో నృత్యాలు, యోగాసనాల్లో తమ విద్యార్థి ఎంపిక పట్ల ప్రధాన చార్యులు హర్షం చేశారు. విద్యార్థి జోగి మహేంద్ర చదువుతోపాటు నృత్యం, యోగాసనాల్లో కూడా మంచి ప్రావీణ్యత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని తమ విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సీనియర్ ఉపన్యాసకులు జయసింహ నాయుడు, ఉపన్యాసకులు, ఉపాధ్యాయులు, కార్యాలయ నిర్వహణాధికారి ముస్తఫా తదితరులు రిపబ్లిక్ డే పెరేడ్ కు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

# వేమన పద్యపోటీల గోడపత్రికల ఆవిష్కరణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



వంద విద్యాసంస్థలలో వేమన పద్యపోటీల గోడపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం నాడు యస్.యస్.బి.యన్ కళాశాలలోని వేమన పౌండేషన్ కార్యాలయంలో జరిగింది. మాజీ ఉపకులపతి ఫౌండేషన్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం జనవరి నెలన నిర్వహించే వంద పాఠశాలలో వేమన పద్యపోటీలలో భాగంగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నామని విద్యాసంస్థలు విజయవంతం చేయాలని అన్నారు.ఈ సందర్భంగా పౌండేషన్ కార్యదర్శి అప్పిరెడ్డి హరినాథరెడ్డి మాట్లాడుతూఆసక్తి ఉన్న విద్యా సంస్థల వారు తమ పేర్లను ఈ నెలఖారులోగా నమోదు చేసుకోవాలని, జనవరి 9 లోపు పాఠశాల స్థాయిలో కార్యక్రమం నిర్వహించాలని కోరారు. పాఠశాల స్థాయిలో ప్రశాంసపత్రాలు, మెడల్, వేమన పుస్తకాలను బహుమతులుగా అందచేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9963917187 నెంబరు సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేమన పౌండేషన్ సభ్యులు మనోహర్ రెడ్డి, లోకన్న, జలీల్ అహమ్మద్, రాజా హెూన్నూర్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి సందేశమే క్రిస్మస్

## -పాంచజన్య పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపించడమే క్రిస్మస్ పర్వదిన ఉద్దేశమని స్థానిక పాంచజన్య పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు, కరెస్పాండెంట్ నంద కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పాఠ శాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాండిల్స్ వెలిగించి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించినారు. విద్యార్థులందరూ శాంతాక్లాజ్, ఏంజిల్స్ దుస్తులు ధరించి వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ, అన్ని మతాల సారాంశం ప్రపంచం లోని ప్రజలందరూ కలిసి మెలసి సుఖ సంతోషాలతో జీవించడమేమన్నారు. దేవుడు ఒక్కడే అని భావించిన నాడు శాంతి సందేశం ఒక్కటే ప్రపంచ నలుమూలలా వినిపిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండి మంచి నడవడికను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, పరిపాలన అధికారి భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, సహాయ ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర కరువు బృందం పరిశీలనకు పొలాలు ఎంపిక

ప్రజాభూమి, ముదిగుబ్బ



ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏర్పడిన కరువు పరిశీలనకు కేంద్ర కరువు బృందం రానున్నదృష్ట వారు పరిశీలించేందుకు పొలాలను అధికారులు ఎంపిక చేశారు. అందులో భాగంగా ముదిగుబ్బ మండలంలోని సంకేపల్లి, జొన్నల కొత్తపల్లి గ్రామాల్లో కంది, వేరుశనగ పంటలను జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యనారాయణ, ముదిగుబ్బ వ్యవసాయాధికారి లక్ష్మీనరసింహులు పరిశీలించి ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈనేపథ్యంలో రైతులు వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవక పంటలు పండలేదని దీంతో తీవ్రదుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు. ప్రభుత్వం తమను అన్నివిధాల ఆదుకోవాలని అధికారులతో ఏకరువు పెట్టారు. ముదిగుబ్బ మండలాన్ని ప్రభుత్వం తీవ్రకరువు మండలంగా ప్రకటించినా అందుకు సంబంధించి పంట నష్టపరిహారం, పంటల బీమా ప్రకటించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తీవ్రకరువు మండలమైన ముదిగుబ్బ మండలానికి ప్రత్యేక రాయితీలిచ్చి అన్నదాతలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సంకేపల్లి, కమ్మవారిపల్లి, గుంజేపల్లి, జొన్నల కొత్తపల్లి, రాళ్ల అనంతపురం, నల్లచెర్లోపల్లి, ముదిగుబ్బ రైతులు ఉన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## -ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
## -సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సభ్యత్వ నమోదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సిఐడి ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం హిందూపురంలో సంబంధిత నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో కేవల్ రోడ్డు, పెనుకొండ రోడ్డు, బెంగళూరు రోడ్డులలో ఆటో కార్మికుల ద్వారా సంవత్సరానికి రూ.25 చొప్పున సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐటియు హిందూపురం పట్టణ నాయకులు వి.ఆర్.రాము, ఆటో పట్టణ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ, ఆటో కార్మికులు ఎలాంటి జీవనోపాధి లేక ఆటో రంగంలోకి రావడం జరిగిందన్నారు. ఎంతో మంది డిగ్రీ, పీజీలు



చదువుకున్నా ఆటో నడుపుకొని జీవనం గడుపుతున్నారని, వారి చదువుకు తగ్గ ఉద్యోగం లేక ఆటో రంగాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. రోజురోజుకు ఆటో కార్మికుల పరిస్థితి దారుణంగా తయారవుతోందని, ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఆటో నడిపినా రోజుకు రూ.300 కూడా మిగిలే పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగులంతా ఈ వృత్తిని ఎంచుకొని వ్యవసాయం దెబ్బతిని ఆటో నమ్ముకొని బతుకుతున్నారని, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆటో కార్మికుల గురించి ఏ ప్రభుత్వం కూడా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. పెద్ద ఎత్తున డీజిల్ ధరలు, ఇన్సూరెన్స్, స్పేర్ పార్ట్స్, ఆటో ధరలు ఒకపక్క పెరిగిపోవడం మరోపక్క ఎలాంటి గత్యంతరం లేక ప్రైవేట్ అప్పులు, ఫైనాన్స్ అప్పులు అధిక వడ్డీలకు తీసుకుని ఆటో నడుపుకుంటూ బ్రతుకు లాగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి కార్మికులకు ప్రభుత్వాలు అండగా నిలబడకపోవడం దురదృష్టకరమన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో కొంతమందికి పదివేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం ఆటో కార్మికుల గురించి ఆలోచించే పరిస్థితి కనిపించడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రవాణా రంగంలో కోట్లాదిమంది కార్మికులు ఆధారపడి ఉన్నారని, అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. భవన నిర్మాణ కార్మికుల తరహాలోని రవాణా రంగంలో ఉన్న కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆటో కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రైవేట్ ఫైనాన్స్ లపై అధిక వడ్డీ వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మోద సురేష్, మోహన్, నాగరాజు, అనిల్, శంకరప్ప, నరేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ రైతుల ఆమరణదీక్ష కు ప్రజా సంఘాల సంఘీభావం

## - అంబేద్కర్ సర్కిల్ లో క్యాండిల్ మార్చ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఢిల్లీ లో రైతుల హక్కుల కోసం పోరాడుతున్న సర్దార్ జగ్జిత్ సింగ్ దలైవాల్ ఆమరణ నిరాహార దీక్షకు మంగళవారం హిందూపురం ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా క్యాండిల్ మార్చ్ పిలుపుమేరకు స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ప్రజాసంఘాల నాయకులు క్యాండిల్ మార్చ్ చేపట్టారు. సర్దార్ జగ్జిత్ సింగ్ దలైవాలాఆమరణ నిరాహార దీక్ష కు ప్రజా సంఘాలు, అఖిల భారత టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు సోమశేఖర్ రెడ్డి, చైతన్య గంగిరెడ్డి సంయుక్త అధ్యక్షతన సంఘీభావ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రైతులపై నల్ల చట్టాలు ప్రయోగించి దాదాపు 700కుపైగా రైతుల ఉసురు తీసిందని, వారి త్యాగాలతో నల్ల చట్టాలు వెనక్కి తీసుకున్నా రైతుల సమస్యలపై వాగ్దానం చేసిన కేంద్ర ప్రభుత్వం డిమాండ్ల ను తీర్చలేదని, రైతుల డిమాండ్ల సాధన కోసం సర్దార్ జగ్జిత్ సింగ్ దలైవాలా కు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఆమరణ నిరాహార దీక్ష లో సర్దార్ జగ్జిత్ సింగ్ దలైవాలా కు ఏమైనా జరిగితే కేంద్రం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సీపీ నాయకులు శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు జమీల్, ఫయాజ్, వైఎస్సార్ సీపీ నాయకులు అమానుల్లా, కదిరీష్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రవి కుమార్, వృక్ష రక్షకుడు భాస్కర్ రెడ్డి, సెల్ ఫోన్ అసోషియేషన్ ఇబ్రహీం, ముసవ్విర్, బీఎస్పీ హరి, సిక్కు రైతులు పల్వీ%శీ%దర్ సింగ్, భగవాన్ సింగ్, సత్పాల్ సింగ్ పాల్గొని కొవ్వొత్తుల ర్యాలీ తో ఆమరణ నిరాహార దీక్ష లో సర్దార్ జగ్జిత్ సింగ్ దలైవాలా కు సంఘీభావం తెలిపారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677